కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలి 3


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


వందేభారత్‌లో ఇక బెర్తులు
• త్వరలోనే అందుబాటులోకి తెస్తాం
• కేంద్రమంత్రి వైష్ణవీ అశ్విన్ వెల్లడి 2

సూర్యాపేట | ఆదివారం | 16-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 112 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు

- తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు అవకాశం
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,జూన్15(( నిజం చెపుతాం న్యూస్ ) : వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు వాతావరణశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా చురుగ్గా ఉన్నాయని పేర్కొంది. దీనితోపాటు రాయలసీమ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా.. మధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి ఉందని తెలిపింది. ఈ రెండింటి ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, నాగర్?కర్నూ ల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్? జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షాలు పడవచ్చని తెలిపింది. హైదరాబాద్ ?లోనూ వర్షాలు పడతాయని తెలిపింది. మరోవైపు నిన్న రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిన్న ఉరుములు..



మెరుపులతో కూడిన వర్షం పడింది. భారీగా వీచిన ఈదురుగాలులకు చెట్లు విరిగి కరెంట్ తీగలపై పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వేములవాడ రాజన్న ఆలయం ఎదుట రోడ్లు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోనూ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

**పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం**

హైదరాబాద్,జూన్15 (( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది.బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి: రాహుల్‌శర్మ, కరీంనగర్: అనురాగ్ జయంతి, పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్యప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్ల: సందీప్‌కుమార్ ఝా, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు.

ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ ఝూను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను

➤ మిగతా 2వ పేజిలో..



# కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్15 ( నిజం చెపుతాం న్యూస్ )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్త ఉన్నారు.ఈ సందర్భంగా సీఎం వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా పటిష్ట చర్యలు

➤ మిగతా 2వ పేజిలో..

# 18న వారణాసిలో మోడీ పర్యటన

- కిసాన్ సమ్మాన్ నిధులు అదేరోజు విడుదల
- కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడి

న్యూఢిల్లీ,జూన్15( నిజం చెపుతాం న్యూస్ )

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 18న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేయదలనున్నారు. అనంతరం 30,000

➤ మిగతా 2వ పేజిలో..



## సర్కారు బడిని.. ఎంతో మందిని ప్రయోజకులను చేశా!

- అన్నిటికీ దగ్గర ఉండే మన బల్లెనే ,మన పిల్లలను చేర్పిద్దాం.
- రాజకీయాలకతీతంగా మనం మన బడిని ...బతికించుకుందాం.
- గ్రామాల్లో అత్యధిక మంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగాలను ఇప్పించిన ఘనత ...నాకుంది.

➤ మిగతా 4వ పేజిలో..

## పార్టీకి వెన్నుపోటు పొడిచినవారిని తిరిగి తీసుకోను

ముంబై,జూన్15 నిజం చెపుతాం న్యూస్ )

మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను వీడిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోబోనని తెలిపారు. సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి ఈ మేరకు మెసేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో శనివారం ఆ కూటమి నేతలు సమావేశమయ్యారు. ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్, కూటమిలోని ఇతర సీనియర్ నేతలతో పాటు ఉద్ధవ్ ఠాక్రే కూడా మీడియాతో మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే శిబిరంలోని శివసేన నాయకులను వెనక్కి తీసుకునే అవకాశాన్ని ఆయన తోసిపుచ్చారు. 'నన్ను విడిచిపెట్టిన వారిని పార్టీలోకి తిరిగి తీసుకోను' అని స్పష్టం చేశారు.

# చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

- తెలంగాణలో నిరంతర విద్యుత్ కోసం కృషి
- ఈఆర్‌సి నిబంధనలు కాదని కమిషన్ వేయడం చట్టవిరుద్ధం
- మా ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటకట్టే ప్రయత్నాలు సరికాదు
- కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన పనిలేదు
- వీలైతే మీరు రాజీనామా చేసి వెళ్లిపోండి
- జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ

హైదరాబాద్,జూన్15 నిజం చెపుతాం న్యూస్ )

విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు.



రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు.

'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది మందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత.

➤ మిగతా 2వ పేజిలో..

# గంజాయి తరలిస్తున్న 11 మంది నిందితులు అరెస్ట్

➤ మిగతా 5వ పేజిలో..

## అనాథ ఆశ్రమం లో అన్నదానం



ధర్మవరం జూన్ 15 (నిజం చెపుతాం)

పట్టణం అంజుమన్ సర్కిల్ శ్రీ మంతుల గురవయ్యాచారి జూవెలర్స్ వారు శనివారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో వృద్దులకు అన్నదానం చేసారు.ఈ కార్యక్రమం లో తల్లి శ్రీమ%శీ% తుల రుక్మిణమ్మ జ్ఞాపకార్థం అన్నదానం చేశామని శ్రీ మంతుల శ్రీ నివాసచారి, శ్రీ రాణి, శ్రీ మ%శీ%తుల తనూష, విష్ణు వర్ధన్, ఆకాష్, రూపిణి శ్రీ మంతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం తప్పక అభివృద్ధి చెందుతుంది... జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి




ధర్మవరం జూన్ 15 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి తప్పక చెందుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ లోని జనసేన నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక పాలన వల్ల రాష్ట్ర ప్రజలు విసిగిపోయి వజ్రాయుధం లాంటి ఓటు ద్వారా బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజారిటీతో గెలిపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో అభివృద్ధి "మూడు పువ్వులు- ఆరు కాయలుగా" వెలుగుతుందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని మంత్రి సత్తి కుమార్ యాదవ్ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్తో కలిసి సమన్వయం చేసుకొని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. మరి ఓడిపోయిన కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నేను ఏమి చేశానని. ప్రజలు నన్ను ఓడించాలని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. అతి త్వరలో వైసిపి పార్టీ కనుమరుగు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్లు అధికారంలో ఉంటుందని వారు తెలిపారు. 28 రోజుల్లో సత్య కుమార్ యాదవ్ ధర్మారంలో రావడం రోజుకు ఐదు గంటలు చొప్పున నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజల హృదయాలలో గూడు కట్టుకున్నాడని తెలిపారు. అంతేకాకుండా సత్య కుమార్ యాదవ్కు వైద్యఆరోగ్య శాఖ మంత్రిగా రావడం పట్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మవరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు జనసేన, టిడిపి, బిజెపి సమన్వయంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యాం కుమార్, వెంకటరెడ్డి, బాలకృష్ణ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి... వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం



ధర్మవరం జూన్ 15 (నిజం చెపుతాం) బక్రీద్ పండుగను ప్రశాంతంగా పట్టణ ప్రజలు జరుపుకోవాలని వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో హిందూ ముస్లింలకు సమావేశాన్ని సీఐ సుబ్రహ్మణ్యం శాంతి సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరు బక్రీద్ పండుగని అదే రీతిలో జరుపుకోవడంతోపాటు అందరి సహాయ సహకారాలు ముస్లిం సోదరులకు అందించాలని తెలిపారు. ఈద్గా మైదానికి ముస్లింలు వెళ్లేటప్పుడు పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ అనంతపురం జిల్లా విభాగ కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్ మాట్లాడుతూ గోవు గురించి, గోహత్య నిషేధం చట్టాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అక్రమంగా ఉన్న గోవదశాలలు వెంటనే మూసివేయాలని, గోవులను ఎక్కడ కూడా వధించకూడదని గోసంతతిని కూడా రైతుకు ఉపయోగ పడనివి ముసలి అయినవి పశువైద్యాధికారి సర్టిఫికెట్ చేసినటువంటి మాత్రమే చంపాలని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో ముస్లిం సోదరులు నాగురు హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, అత్తర్ రహీం బాషా, చాంద్ బాషా, ఖలీల్ రెహమాన్, కుల్లాయప్ప, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి..తొగరు మూర్తి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 15.. నిజం చెపుతాం న్యూస్..**




ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు వెలగల ఫణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇరవై మంది రక్తదానం చేసి, యాభై మంది రక్త దాతలు బ్లడ్ గ్రూపులు అందించి అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి రక్తదాతలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ..రక్తదానం చేసిన వారు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారి కళ్ళల్లో వెలుగులు నింపి.. విశ్వమంత గొప్పగా కనిపిస్తారని కొనియాడారు.రక్త దానం చేసే దాతకు కులం లేదు మతం లేదు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే కేన్సర్ ముప్పు తగ్గుతుందని,సంవత్సరంలో ఒక్కసారైనా రక్తదానం చేస్తే తొంబై శాతం గుండెపోటు ముప్పు తగ్గించుకోవచ్చు అని తెలిపారు. రక్తంలో అధికంగా ఉండే ఇనుము శాతం వల్ల రక్తనాళాలు పూడికపోయి గుండెపోటు,నొప్పి ఉంటుందని,రక్తదానం తో ఈ ఇనుము నిల్వలు తగ్గి తద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్లుతెలియజేస్తున్నారని తెలిపారు. ఒక్కసారి రక్తదానం చేయడం వలన 650 కిలో క్యాలరీలు తగ్గి శరీర బరువు అదుపులోకి వస్తుందని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షులు వెలగల ఫణికృష్ణారెడ్డి ప్రారంభించారు. బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్,సత్తిరెడ్డి రవికుమార్ ఆంధ్ర ప్రకాష్,ఫణికృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు,సాయి,మహేష్, సత్యనారాయణమూర్తి తదితరులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ డాక్టర్ సునీత సిబ్బంది చింతపల్లి వాసు,ప్రభాకర్ శర్మ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

➢ మొదటి పేజి తరువాయి

ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయ పూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. పరిస్థితులను గమనించే నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విద్యుత్తు అవసరాల దృష్ట్యా విభజన చట్ట ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఎంతమాత్రం సరిపోదు. 2014 నాటి వినియోగాన్ని బట్టి దాదాపు 2,700 మెగావాట్ల కొరత ఉంది.నాటి ఆంధ్రప్రదేశ్ కరెంట్ సరఫరాను ఎగవేయడం వల్ల 1,500 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రాకపోవడం వల్ల 900 మెగావాట్లు కలిపి మరో 2,400 మెగావాట్ల లోటు ఏర్పడింది. మొత్తమ్మీద సుమారు 5,000 మెగావాట్ల కొరతతో తెలంగాణలోని విద్యుత్తు రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కడానికి శాశ్వత ప్రయోజనాలు కోసం విద్యుత్తు పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచాం. ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7,778 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్తు, తర్వాత సుమారు 20,000 మెగావాట్లపైచిలుకుకు చేరింది. దేశంలోనే నాణ్యమైన నిరంతరాయ కరెంటు అన్ని రంగాలకూ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రంగా మారింది. 2014 నాటికి తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం 1,196 యూనిట్లు ఉండగా, పదళ్లలో అది 2,349 యూనిట్లకు పెరిగింది. ఈ విజయాలు ఆషామాషీగా సాధించలేదు. విద్యుత్తు కొనుగోళ్ల విధానంలో, నూతన విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటులో చట్టాలను, నిబంధనలను పాటించాం. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003ను అనుసరిస్తూ అవసరమైన అన్ని రకాల అనుమతులను పొంది ఎస్.ఇ.ఆర్.సి తీర్పులకు లోబడే చర్యలూ తీసుకున్నాం. దీనిపై అభ్యంతరాలు ఉంటే ఇ.ఆర్.సిలో ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై తీర్పు నచ్చకుంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చు. ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి తెలుగుదేశం ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి తెలంగాణ ఇ.ఆర్.సికి అభ్యంతరాలు చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాతే తెలంగాణ విద్యుత్తు సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఇ.ఆర్.సి. ఆమోదముద్ర వేసింది. అప్పుడు అభ్యంతరం ఉండి ఉంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు లేదా ఇతర కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉంది. కానీ ఆయన ఆనాడు ఎలాంటి అప్పీలుకూ వెళ్లిన దాఖలాలు చేయలేదు. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్తు విజయాలను సాధించిన గత ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ శ్వేతపత్రాలు విడుదల చేశారు. వాటిపై చర్చలు జరిగాయి. రెగ్యులేటరీ సంస్థల తీర్పులపై విచారణ చేయొద్దన్న ఇంగితం లేకండా కమిషన్ ఏర్పాటు చేశారు. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన వ్యక్తి కూడా న్యాయ ప్రాధికార సంస్థల తీర్పులపై ఎంక్వైరీ చేయొద్దని సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే, పరిగణనలోకి తీసుకోకుండానే పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. వాటిపై నా అభ్యంతరాలను మీకు తెలియజేస్తున్నానని కెసిఆర్ తన లేఖలో వివరించారు.

# తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

➢ మొదటి పేజి తరువాయి

కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నంద్‌లాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు

➢ మొదటి పేజి తరువాయి

భద్రాచలంలో శుక్రవారం 5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దాంతో రామాలయం వద్ద ఉన్న అన్నదాన సత్రం చుట్టూ నీళ్లు చేరి చెరువును తలపించింది. నిన్న ఒక్కరోజే కురిసిన వర్షానికి స్లూయిస్ బ్రేక్ అవ్వడంతో అన్నదాన సత్రంలోకి నీళ్లు చేరాయి.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

➢ మొదటి పేజి తరువాయి

చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు యూనిట్ గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్మెంట్ ను ఇంటిగ్రేట్ చేయాలని తెలిపారు. ఔటర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు. ఇప్పటికే 141వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు వారికి తెలిపారు. వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నీరు ఎక్కువ వచ్చి చేరే ప్రాంతాల నుంచి సునాయాసంగా వరద నీరు వెళ్లేలా వాటర్ హార్వెస్ట్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

రోడ్డుపై నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చరపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హోమ్ గార్డుల రిక్రూట్ మెంట్ చేపట్టాలని ఆదేశించారు.

## 18న వారణాసిలో మోడీ పర్యటన

**కిసాన్ సమ్మాన్ నిధులు అదేరోజు విడుదల**

**కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్15 నిజం చెపుతాం న్యూస్ )

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 18న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేయదలనున్నారు. అనంతరం 30,000 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సమన్వయంతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కరేంద్రమోదీ జూన్ 10న మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ పీఎం కిసాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తద్వారా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్లకు నేరుగా రూ.6,000 వార్షిక మొత్తంగా జమ అవుతుంది. ఒక్కో ఇన్‌స్టాల్‌కు రూ.2,000 చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా ఈ మొత్తాన్ని జమచేస్తారు. కాగా, 17వ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.20,000 కోట్లు విడుదల చేసే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది రైతులు పాల్గొంటారని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారణాసిలో ప్రధాని 'సింగిల్ క్లిక్'తో బటన్ నొక్కిన వెంటనే 9.26 కోట్ల మంది రైతు లబ్దిదారులకు ఆ మొత్తం చేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులను చైతన్యవంతులను చేసేందుకు దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన్ కేంద్రాలు, లక్షకు పైగా ప్రైమరీ అగ్నికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

## వందేభారత్‌లో ఇక బెర్తులు

**త్వరలోనే అందుబాటులోకి తెస్తాం కేంద్రమంత్రి వైష్ణవీ అశ్విన్ వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్15( నిజం చెపుతాం న్యూస్ )

ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు కేందప్రభుత్వం వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే వందేభారత్ ఏసీ చైర్‌కార్ రైళ్లు అందుబాటులోకి రాగా.. తాజాగా వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకురానుంది. గత కొంతకాలంగా ఈ పక్రియ కొనసాగుతోంది. తాజాగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లకు సంబంధించి ఓ ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయనుందన్నారు. మరోవైపు వెయిటింగ్ లిస్ట్ సిస్టమ్‌కు పరిష్కారం కోసం రైల్వే శాఖ ప్రయత్నిస్తోందని అన్నారు. రైళ్ల సంఖ్య, బెర్తుల సంఖ్య పెంచడం ద్వారా వెయిటింగ్ లిస్ట్ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. మరో 60 రోజుల్లోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయడానికి సిద్ధంగా ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే ఈ రైళ్ల కోసం రెండు ప్రత్యేక ట్రాక్‌లను సిద్ధం చేశామన్నారు. ఈ రెండు ట్రాక్‌లపై ట్రయల్స్ పూర్తైన తర్వాత ప్రయాణీకులకు వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులో రానున్నట్లు తెలిపారు. ప్రయోగ దశలో నాలుగు స్లీపర్ క్లాస్ కోచ్‌లతో రైలును సిద్ధం చేసినట్లు తెలిపారు.రానున్న ఐదేళ్లలో సుమారు 400 వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్



రాజాపేట, జూన్ 15నిజం చెపుతాం )సీనియర్ జర్నలిస్ట్ తిప్పారం కనకయ్య మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ ఇటీవల మరణించగా శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్,జర్నలిస్టు సంఘ నేతలు చీర మహిపాల్,మీస వెంకటేశం లతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా తాను నమ్ముకున్న జర్నలిజం ద్వారా సమాజ హితం కోసం పాటుపడుతున్న తిప్పారం కనకయ్య కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, జర్నలిస్టు సంఘాలు,ప్రజా సంఘాలు అండగా ఉంటాయన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట,జూన్15(నిజంచెపుతాం) తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని. హైదరాబాద్ లోని ప్రజాభవన్ శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిసి. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారి చిత్రపటం,అభిషేక లడ్డు ప్రసాదన్నీ అందజేశారు. వీరితోపాటు యాదాద్రి ఆలయ ఈవో భాస్కరరావు పాల్గొన్నారు.

## పెద్ద గొని యాదయ్య గౌడ్ మృతికి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి ఉప్పల లింగుస్వామి

సంస్థాన్ నారాయణపురం జూన్15(నిజంచెపుతాం):నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగోని యాదయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గుత్త ప్రేమ్చందర్ రెడ్డి,రాస మల్ల యాదయ్య,గుత్త రవీందర్ రెడ్డి,కుందారపు యాదయ్య, సిపిఐ నాయకులు మోగుదాల సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి ఇస్తారి, పెద్దగోని విష్ణు గౌడ్,ఈసాఖాన్, గునిగంటి రాజు,పెద్దగోని వెంకటేష్ గౌడ్,బద్దుల యాదగిరి,వీరమల్ల ఆంజనేయులు,దితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముద్దంగుల నరసింహ్మా**



సంస్థాన్ నారాయణపురం జూన్15(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలనకు మహర్దశ వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముద్దంగుల నరసింహ్మా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే నేడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలకు మహర్దశ వచ్చిందని ప్రారంభం రోజే స్కూల్ యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించారు. అదేవిధంగా డిజిటల్ క్లాసులు కంప్యూటర్ల ఏర్పాటు నూతనంగా మంచినీటి సరఫరాలు,నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు అందించే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం మహోత్సవానికి బిక్షమయ్య గౌడ్ ను ఆహ్వానించిన సంతోష్




ఆలేరు జూన్ 15 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ కనకదుర్గాదేవి ఆలయానికి విచ్చేసిన ఆలేరు మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ను సరబు సంతోష్ తన ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా స్వీకార మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అలాగే వారితో పాటు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మరియు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ లను కూడా ఆహ్వానం పత్రికా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి ఆంజయ్య స్వామి,జిల్లా కోశాధికారి తోట ప్రశాంత్,యువజన నాయకుడు బచ్చు మణికంఠ,ఆలేరు పుర ప్రముఖులు సాగర్ రెడ్డి,పాశికంటి శ్రీనివాస్,పత్తి వెంకటేష్,సంపత్ ,ఉప్పలయ్,పుట్ట పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం సిద్ధులు



ఆలేరు జూన్ 15 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధి లోని కొలనుపాక గ్రామానికి చెందిన సి.ఐ.ఎస్ గడ్డం సిద్ధులు శనివారం నాడు హైదరాబాదు లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును ఆపాలని రెండు రోజుల క్రితమే కలెక్టర్ తో ఎమ్మెల్యే మాట్లాడారు...



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ..శుక్రవారం బిజెపి పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఏదైతే అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపును ఆపాలని నిరసన వ్యక్తం చేశారో దానికి సంబంధించి రెండు రోజుల క్రితమే భువనగిరి శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి కలెక్టర్ తో మాట్లాడారని. దీనిపై ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రమును కూడా సమర్పించడం జరిగిందని తెలియజేశారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు, నిన్న బిజెపి వాళ్ల నిరసన చూస్తే అలానే అనిపించిందని అన్నారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలింపు ఆలోచనలు జరిగి నాలుగు రోజులు అవుతుందని, కానీ బిజెపి వాళ్లు ఈరోజు నిద్రలేచి మాట్లాడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని. అసలు ప్రజాక్షేత్రంలో ఉన్న ఏ పార్టీ కార్యకర్తలైన, నాయకులైన రోజువారి వార్తలను చదివి ఆ తర్వాత కార్యక్రమానికి వెళ్తే బాగుంటుందని బిజెపి నాయకులకు సూచించారు. బిజెపి వాళ్లు స్థానిక ఎమ్మెల్యే దీనిపై చొరవ తీసుకోవాలని ఏదైతే డిమాండ్ చేశారో అది రెండు రోజుల క్రితమే ఎమ్మెల్యే కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని ముందు అది తెలుసుకొని కార్యక్రమం చేస్తే బాగుండు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, అసెంబ్లీ అధ్యక్షులు బొల్లేపల్లి వినయ్, మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఎండి. షరీఫ్,జిల్లా కార్యదర్శి ఎండి.మసూద్,ఉగ్గి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎ.ఎజాస్ ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు




ఆలేరు జూన్ 15 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ పరిధిలోని ఇందిరా కాంగ్రెస్ భవనం లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం ప్రియతమ నేత తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా శనివారం నాడు ఆయన జన్మదిన వేడుకలను ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ.ఏజాజ్ ఆధ్వర్యలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలి

**సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శవర్గ సభ్యులు ఎస్.వీరయ్య**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి.ఎస్.వీరయ్య సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శవర్గ సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు.శనివారం సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో 15, 16వ తేదీల్లో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని గతం కంటే ప్రజా ఆదరణ తగ్గిందని సీట్లు తగ్గినాయని తగ్గడానికీ కారణాలు బిజెపి ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలని జిఎస్టి పెద్ద నోట్ల రద్దు రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలు వల్ల దేశంలో బిజెపికి ప్రజల్లో బలము తగ్గిందని 400 సీట్లు వస్తాయి అనుకున్న బిజెపికి 240 మాత్రమే వచ్చాయని తన ఎన్డీఏ కూటమికి కలుపుకుంటే 292 సీట్లు వచ్చినాయని రాజ్యాంగాన్ని మార్చడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని 100 రోజులు పూర్తవుతున్నా కానీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని రైతులకు రుణమాఫీ ఆగస్టులో చేస్తానని చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నాట్ల సీజన్ కాబట్టి రుణమాఫీ వెంటనే ఇప్పుడు చేయాలని ఆగస్టు వరకు అవసరం లేదని నిట్ పరిక్ష పేపర్ లీక్ కారకుల పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇతర హామీలు వెంటనే అమలు చేయాలని,ప్రజా ఉద్యమాలను తీవ్ర తరం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టిపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహ మాటూరి బాలరాజు కల్లూరు మల్లేశం దాసరి పాండు మేక అశోక్ రెడ్డి

జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ సిరిపంగ స్వామి సైదులు బూరుగు కృష్ణారెడ్డి పొలగాని జయరాములు దయ్యాల నరసింహ ఎండి.పాషా శ్రీనివాస చారి ఏక్బాల్ వెంకన్న నరసింహులు బొల్లు యాదగిరి లింగారెడ్డి అవ్వారి రామేశ్వరి,రాములమ్మ, నాయకులు గూడూరు అంజిరెడ్డి,సంగు నరేందర్ గద్దె నర్సింలు,నాయకులు దండగిరి పార్వతి బాలకృష్ణ,అంజయ్య, ఎల్లయ్య,శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలోని పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి

రాజాపేట,జూన్15(నిజంచెపుతాం)

రాజపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి ఆకస్మాకంగా సందర్శించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సందర్శన ఉన్న కారణంగా సభా వేదిక పరిశీలన,సన్నాహక సమావేశం నిర్వహించి ఎంఈఓ జంగిటి కృష్ణకి,ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి లకు సభా నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న పనుల పురోగతిని,మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి , మండల విద్యాశాఖ అధికారి జంగిటి కృష్ణ, సి.ఎం.ఓ. పెసరు లింగారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయ బృందం, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణారెడ్డి



సంస్థాన్ నారాయణపూర్ జూన్ 15(నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మహమ్మదాబాద్ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షిక మహోత్సవాలు గ్రామ ప్రజలు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి పాల్గొని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు భక్తులు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న బూడిద భిక్షమయ్య గౌడ్

ఆలేరు జూన్ 15 (నిజం చెపుతాం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని శ్రీ కనక దుర్గ దేవి 9వ వార్షికోత్సవం సందర్భంగా దుర్గదేవి ని దర్శించుకొని సకాలంలో వర్షాలు కురిసి రైతులు ఆనందఉండాలని కోరుకున్న ఆలేరు మాజీ ఎంఎల్ఏ బుడిద బిక్ష్మయ్య గౌడ్. వారి వెంట మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్,కౌన్సిలర్ బేతి రాములు,మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ గౌడ్,పట్టణ కార్యదర్శిలు పత్తి వెంకటేష్, సరాబు సంతోష్,దయ్యాల సంపత్,పాశికంటి శ్రీనివాస్,జల్లి నరసింహులు,పుట్ట పవన్,జింకల భరత్,టింకు,యాట శివ,పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిని.. ఎంతో మందిని ప్రయోజకులను చేశా!

- అన్నిటికీ దగ్గర ఉండే మన బల్లెనే ,మన పిల్లలను చేర్పిద్దాం.
- రాజకీయాలకతీతంగా మనం మన బడిని ...బతికించుకుందాం.
- గ్రామాల్లో అత్యధిక మంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగాలను ఇప్పించిన ఘనత ...నాకుంది.




తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల.. సర్కారు బడిని ఎనుకట అందరూ నా దగ్గరికి వచ్చి చదువుకున్నారు .నా కాడ చదువుకున్నోళ్లందరూ మంచిగా ఎదిగింర్రు. వాళ్లను చూసినప్పుడు నాకు మస్తు కృషి అనిపిస్తది. గాని ఇప్పుడు ప్రైవేట్ స్కూల్లో అని టెక్నో స్కూల్ అని ఇంటర్నేషనల్ స్కూలు అని తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలను సరిగ్గా పట్టించుకుంటలేరు నాకు ఏం చేయాలో అర్థం అయితలేదు ఇక నాకు పోటీగా సర్కార్ వాళ్లు గురుకులాలను మోడల్స్ స్కూళ్లను పెట్టింర్రు నాకైతే పిల్లలు అందరూ నా దగ్గరే చదువుకుంటే మస్తుగా అనిపిస్తది .మా బడికి వచ్చే సార్లకు మేడం కష్టపడి ప్రతిరోజు విద్యార్థులకు బోధిస్తున్నారు దీనితో ఉత్తమమైన ర్యాంకులు వస్తున్నాయి. మా ప్రాథమిక పాఠశాలలో గడిచిన 40 సంవత్సరాలకు పోలిస్తే కనీసం సుమారు 500 మందికి పైగా వివిధ హెూదాలో వివిధ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు..ఈ జనాలకు అర్థమైతే లే అందరూ ప్రవేట్ బడులంట ఉరుకుతున్నారు అట్లా ఊరికి ఊరికి ఆగమై పైసలు పోగొట్టుకుంటుంర్రు, తప్ప చదువు మాత్రం పూర్తి స్థాయిలో విద్యార్థులకు రావట్లేదని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా సార్లు మేడంలు బాగా చదువుకున్నోళ్లు మంచిగా పాఠాలు చెప్తారు మా బల్లె ఆటలు పాటలు అన్నీ ఉంటాయి ఇంగ్లీష్ మీడియం ఉండనే ఉండే పోరగాళ్ల అందరికీ ఫ్రీగా బుక్స్ ఇస్తాం యూనిఫామ్స్ కూడా ఇవ్వబడుతిమి పగటిపూట మంచిగా బువ్వ పెడతాం ఇంకేం కావాలి . ఎనుకటి కంటే ఇప్పుడు సర్కారు బల్లెలో సౌలతలు మంచిగా అయినాయి లైబ్రరీ సైన్స్ ,ల్యాబ్ కంప్యూటర్ ,ల్యాబ్ అన్ని పెట్టింర్రు జనాలు కూడా జర ఆలోచించాలి ఇవన్నీ ప్రైవేట్ స్కూల్లో ఉంటాయా చెప్పండి ఈసారి కూడా మన బడిలో టెన్త్ క్లాసులో అందరూ పాస్ అయినారు జిపిఏలు కూడా వచ్చినయి బాసర ట్రిపుల్ వస్తాయని పోరగాళ్లు ఖుషి గా ఉన్నారు అందరి గట్టిగా అనుకుంటే గవర్నమెంట్ స్కూలు మంచిగా నడుస్తాయి సర్కారు బడి మంచిగా నడిస్తేనే బీద బుక్కి అందరు చదువుకుంటారు మీరందరూ పిల్లలను సర్కారు బడికి పంపండి

సర్కార్ ఫ్రీ బస్సు పెడితే మహిళలు గంటలు గంటలు నిలబడి, ఊరికి ఊరికి ఎక్కుతున్నారు కదా, మరి ఫ్రీ స్కూల్ అంటే ఎందుకు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలకు పంపడానికి వెనక ముందు ఆడుతుంర్రు. బస్సు డ్రైవర్ మీద ఉన్న నమ్మకం... విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులపై లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదివరకు మూతపడ్డ పాఠశాలను కూడా సర్కారు ఇప్పుడు మళ్లీ నడుపుతారట. అన్నిటికి దగ్గర ఉండే మనం మన పాఠశాలలలోనే మన పిల్లలను చేర్పిద్దాం. మనం మనబడి ని బతికించుకుందాం. బడి బాట కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా విజయవంతం చేద్దాం.

తెలంగాణ ప్రభుత్వానికి సహకరిద్దాం... మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామా, పదండి ...పదండి చేతులు ...చేయులు కలిపి పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి... విద్యార్థులను తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాల లో... చేర్పిద్దామా మరి..

## ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలి



విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ జూన్ 15 నిజం చెపుతాం:

ప్రభుత్వ ప్రతి పాఠశాలలో హాజరు శాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి హాజరు శాతం పెంచాలని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని శనివారం ప్రొ, జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని భక్కల్వాడి హై స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసి నా మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి పాఠశాల పరిసరాలను పరిశీలించి మంచి నీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు తెలియపరిచిన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు అలాగే టెయిలెట్స్ సమస్య ఉన్నట్లుగా ఉపాధ్యాయులు తెలియజేయడంతో సంబంధిత అధికారిని పిలిపించి అతి త్వరలోనే మరమ్మత్తు పనులు చేయాలని సూచించారు అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్స్ లో కంటే కూడా అత్యధిక నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నారు..కావున విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మల్లయ్య బట్టు



సంస్థాన్ నారాయణపూర్ జూన్ 15(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కస్తూరిబా గిరిజన పాఠశాల,అలాగే మోడల్ పాఠశాలలను రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్.పి.డి) మల్లయ్య బట్టు విచ్చేసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు జరుగుతున్న వాటిపై పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ. శివకుమార్,ఏ.ఈ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శివరంజని,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశీర్వాద్,శ్రవణ్,లింగాస్వామి, వెంకటేష్,కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో బీసి బిడ్డ సవితకు స్థానం కల్పించినందుకు చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు



సంస్థాన్ నారాయణపురం జూన్15 (నిజంచెపుతాం):

ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో కురుమ కుల సామాజిక వర్గానికి చెందిన ఎస్ సవిత కురుమ కి మంత్రివర్గంలో స్థానం కల్పించి బీసీ సంక్షేమ శాఖ,హాయిండ్లుమ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాదులో యావత్ తెలంగాణ కురుమ సంఘం తరపున బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలతో అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక బీసీ బిడ్డా కురుమ కులానికి చెందిన ఎస్ సవిత కురుమ కి మంత్రి వర్గంలో స్థానం కల్పించిన నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదములు తెలియజేస్తూ తెలంగాణలో కూడా కురుమ కులానికి చెందిన బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ్మ కురుమ,కుండే చిన సత్తయ్య కురుమ,కుండే సత్తయ్య కురుమ,బైకన్ నరేందర్ యాదవ్,కుమార్ యాదవ్,ధనంజయ్,మాలిగ రమేష్ కురుమ,తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వారాంతపు సంత 774000 వేలంపాట



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలోని వారాంతపు సంత వేలం పాట పూర్తయింది. శనివారం ప్రత్యేక అధికారి చామల రమణారెడ్డి సమక్షంలో గ్రామ కార్యదర్శి భీమా రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా రూ.7,74,000 లక్షలకు అనంతుల వెంకన్న అనే వ్యక్తి దక్కించుకున్నాడు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం అదనంగా 1,25,000 రూపాయలు పోవడం పట్టణ ప్రజలను ఆశ్చర్య పరిచింది. జూన్ 15, 2024 నుండి జూన్,15, 2025 వరకు కొనసాగుతుందని కార్యదర్శి భీమా రెడ్డి తెలిపారు...

## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ లతా రెడ్డి



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలంలో బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరు కాగా గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయ్ కుమార్ రెడ్డిలు ఎంపీని ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, నల్లు రామచంద్ర రెడ్డి ,ముత్యాల వెంకన్న, కటకం సూరయ్య ,తొట్ల శ్రీనివాస్ గౌడ్, రమేష్ , వెంకన్న గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కల్నల్ సంతోష్ బాబు త్యాగం చిరస్మరణీయం

**ఐ వి ఓ స్టేట్ కోఆర్డినేటర్ గుండా మధుసూదన్ రావు**




కోదాడ,జూన్15(నిజం చెపుతాం)

దేశం కోసం కల్నల్ సంతోషబాబు చేసిన త్యాగం చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు .శుక్రవారం సంతోష్ బాబు వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు కల్నల్ సంతోషబాబు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఓ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా. మధుసూదన్ రావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగనీ. ప్రసాద్, పిఆర్వో ఎస్. రమేష్,వై ఉపేందర్, నాగ సైదులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి అనంత చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి వంగవీటి భరత్ చంద్ర,కే.వెంకన్న, బి.సైదులు,వెంకట లక్ష్మీనారాయణ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కు నోటిస్ లు. ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం

**బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాడికొండ సీతయ్య**



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 నిజం చెపుతాం

గత 10సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం లో అన్ని రంగాలలో వ్యవసాయం.. పరిశ్రమలకు. గృహాలకు.. అన్ని వర్గాల ప్రజలకు 24గంటలు నాణ్య మైన విద్యుత్ అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ కమిషన్ పేరుతో నోటిస్ లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఎంతో కష్ట పడి ధ్వంసం అయి ఉన్న విద్యుత్ వ్యవస్థను గాడి లో పెట్టి ప్రజలందరికి సంక్షేమన్ని అందించి ఉత్పత్తి పెరుగే విధంగా విద్యుత్ ను అందించిన కెసిఆర్ ఇబ్బంది పెట్టి పబ్బం గడుపుకోవాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## నకిలీ విత్తనాలు, గంజాయి, గుట్కా అమ్మకాలు చేస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం...



తుంగతుర్తి సీఐ శ్రీను, ఎస్సై ఏడుకొండలు

మెయిన్ రోడ్ పై పోలీసుల కళాజాత అవగాహన సదస్సు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 నిజం చెపుతాం

సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలో సూర్యాపేట పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ఎస్సై ఏడుకొండలు మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక లాంటివారు అటువంటి వారికి నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే రైతు నష్టపోయి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారు కావున పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ షాప్ ల వారు నకిలీ విత్తనాలు అమ్మ రాదని ప్రతి దానికి బిల్లు రికార్డ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లా నుంచి వచ్చి కూడా పత్తి మిరప విత్తనాల అమ్ముతూ రైతులు నష్టపరుస్తున్నారు. కావున రైతులు మోసపోకుండా ఉండడానికి ఈ యొక్క అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు తెలంగాణలో ఎక్కువ సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల కూడా ప్రముఖంగా ఉండాలని ఇష్టం వచ్చిన లింకులు, ఓటీపీ మోసపోవద్దని హెచ్చరించారు. కిరాణం షాపులలో గుట్కా అమ్మిన పిడి యాక్ట్ నమోదు చేస్తున్నట్లు హెచ్చరించారు. గ్రామాల్లో ఎటువంటి సంఘటనలు జరిగిన తక్షణమే పోలీస్ శాఖ 100 కాల్ వారికి తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పోలీస్ కళాజాత బృందం, ఎల్లయ్య గోపి,కృష్ణ, చారి, సైదులు, రవి ,బుచ్చి రాములు, నాగరాజు స్థానిక ప్రజలు, పాల్గొన్నారు

## వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో పేదలకు వస్తువులు పంపిణీ




అధ్యక్షుడు వంగవీటి నాగరాజు

కోదాడ,జూన్15(నిజం చెపుతాం)

వాసవి క్లబ్ కోదాడ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈరోజు శనివారం వాసవి క్లబ్ కోదాడ డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ సెంటర్లో గల పేదలకు చేతి కర్రలు పంపిణీ చేశారు బాలుర ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాన్ని అందజేసి విద్యార్థులకు కంబాక్స్ నోట్ బుక్స్ లు పంపిణీ చేశారు ట్రాఫిక్ పోలీసులకు మాస్కులు శాలువాలు అందజేశారు పదిమందికి నూతన సభ్యత్వాలు అందజేసినారు కోదాడ రామాలయంలో వాసవి మాత అమ్మవారికి నక్లెస్ బహుకరించారు బేతవోలు గ్రామంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి హారం అందజేసి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐపీసీ చీఫ్ గెస్ట్ ప్రభాకర్ ఐపిసి గరినే శ్రీనివాసరావు వంగవీటి గురుమూర్తి పబ్బా గీతా దేవి యాదారాణి ఓరుగంటి రమ వంగవీటి పద్మ వాసవి క్లబ్, కోదాడ సెక్రెటరీ చిత్తలూరి భాస్కర్ కోశాధికారి వెంపటి ప్రసాద్ ఆర్సీ లక్ష్మీ నరసయ్య జగని ప్రసాద్ పైడిమర్రి సతీష్ ఇమ్మడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న 11 మంది నిందితులు అరెస్ట్



కోదాడ,జూన్15(నిజం చెపుతాం)

కోదాడ పట్టణ పరిధిలో నిన్న అర్ధరాత్రి దాటిన సమయంలో ఎస్ హెచ్ ఓ కోదాడ టీం తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానస్పదంగా తనిఖీ చేయగా 4.5 కేజీల గంజా 11 మంది నిందితులపై కేసు నమోదు చేయడం జరిగింది. ఐదు టూ వీలర్స్ రెండూ త్రీ వీలర్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఎక్సైజ్ శాఖ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాసవి క్లబ్ విజయం మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



కోదాడ,జూన్15(నిజం చెపుతాం)

వాసవి క్లబ్ విజయం కోదాడ ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ ప్రోగ్రాం వనితా క్లబ్ మరియు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు చెప్పడంతో ఈ ప్రోగ్రాం ని దిగ్విజయంగా వాసవి క్లబ్ విజయం వారు 2024 లో చాలా బాగా కోదాడలో చేయడం జరిగినది అయితే ఈ ప్రోగ్రాం లో వారు ఒక ఏడు కార్యక్రమాలు చెప్పడం జరిగినది ఆ కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగింది. వాసవి అమ్మవారి గుడిలో సర్వీస్ కింద అమ్మవారి గుడిలో సీలింగ్ ఫ్యాన్ ఇవ్వడం జరిగినది బేతవోలు వాసవి అమ్మవారి గుడి నందు మరొక సీలింగ్ ఫ్యాన్ వాసవి క్లబ్ విజయం నుంచి ఇవ్వడం జరిగినది.కోదాడ లోని బాయ్స్ హై స్కూల్ నందు నోట్ బుక్స్ 100 మరియు 40 కంబాక్సులు పిల్లలకి పంచడం జరిగినది అదేవిధంగా ఈ స్కూల్లో 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ వాసవి క్లబ్ విజయం నుంచి ఇవ్వడం జరిగినది. రెండవ వాటర్ ట్యాంక్ కోదాడలోని బ్రహ్మంగారి గుడి నందు వెయ్యి లీటర్ల వాటర్ క్యాన్ వాసవి క్లబ్ విజయం నుంచి ఇవ్వడం జరిగినది. కోదాడలోని వాసవి మాత అమ్మవారి గుడిలో బీదలకు 5 గొడుగులు 5 ముసలివారికి స్టిక్స్ ఇదే గుడిలో ఇవ్వడం జరిగినది కోదాడ లోని రంగా థియేటర్ సెంటర్ నందు ఒక కానిస్టేబుల్ కు ఒక టవల్ ఐదు మార్కులు ప్రజెంట్ చేయడం జరిగినది న్యూ మెంబర్స్ జాయినింగ్ పదిమంది సభ్యులను జాయిన్ చేయడం.రెండు వాటర్ ట్యాంకులు 1000 లీటర్లవి వాసవి క్లబ్ విజయం నుంచి పైన చెప్పిన విధంగా బాయ్స్ హై స్కూల్ నందు ఒకటి బ్రహ్మంగారి గుడి నందు మరొకటి ఇవ్వడం జరిగినది ఐ డొనేషన్ ఒకటి పేరు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం, వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్ ట్రెజరర్ యాదా కిరణ్ కార్యక్రమానికి గెస్ట్ గా వచ్చిన అనంతల ప్రభాకర్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఇంకో గెస్ట్ గరిన శ్రీనివాసరావు, ఐపిసి అదే విధంగా ఐఇసి ఆఫీసర్ వంగవీటిగురుమూర్తి, ఐపీసీ పంబా గీతా, ఆర్ సి చల్లా లక్ష్మీనరసయ్య, జెడ్ సి ఇమ్మడి సతీష్ బాబు, డి ఐ జగిని ప్రసాద్, ఆర్ఎస్ పైడిమర్రి సతీష్, ఓరుగంటి రమాదేవి, యాదరాణి, వనిత క్లబ్ ప్రెసిడెంట్ మంజుల కవితా, వంగవీటి మధు, గుండా సోమేశ్వరరావు, మధు అశోక్ బాయ్స్ హై స్కూల్ యాజమాన్యం బ్రహ్మంగారి గుడి చైర్మన్ జూకూరి అంజయ్య మరియు గరిడేపల్లి లక్ష్మణరావు బ్రహ్మీజీ రంగా కోటేశ్వరరావు మరియు ఆర్యవైశ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయడం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి దాతలు గా ఉన్నవారు గుండా సోమేశ్వరరావు వెంకటలక్ష్మికొట్రిక్ సంతోష్ కుమార్

గుండా వెంకటేశ్వర్లు సుజాతవెంకటేశ్వర శానిటరీ అండ్ చంద్రకళ శారీస్ అండ్ మ్యాచింగ్ గుండా చంద్రశేఖర్ కారం శెట్టి రవి సంధ్యచిదర ప్రభాకర్ శ్రీలక్ష్మి

సన్నె రామకృష్ణ రూపా దేవిబెలిదే అశోక్ దంపతులుఈ కార్యక్రమం ఎంతో అద్భుతంగా వాసవి క్లబ్ విజయం కోదాడ వారు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి దాతలుగా ఉన్నవారు పై ఆ అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారు నిండు నూరేళ్లు అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ గా కోరుకుంటున్నాను.

## గ్రామ ప్రజలందరూ సోదరభావంతో మెలగాలి

ఇన్స్పెక్టర్ బి.తులసిధర్





రాజమహేంద్రవరం రూరల్: జూన్ 15 (నిజం చెపుతాం న్యూస్ కడియం) కడియపులంక పంచాయతీ వెంకాయమ్మ పేట నందు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కొందరు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వీటిని రాత్రి సమయంలో కొందరు వ్యక్తులు ఆ ఫ్లెక్సీలను చింపేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై సౌత్ జోన్ డిఎస్పి ఎమ్.అంబికా ప్రసాద్ ఆదేశాల మేరకు కడియం ఇన్స్పెక్టర్ బి.తులసీదర్, ఎస్ఐ బి.నాగ దుర్గ ప్రసాద్ వెంకాయమ్మ పేట గ్రామ ప్రజలతో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ తులసీధర్ మాట్లాడుతూ ఎన్నికలు ముగిసాయని, ప్రజలు వారికి నచ్చిన ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారని, మరల ఐదు సంవత్సరాల వరకు ఎలక్షన్లు రావన్నారు. ఇది దృష్టిలో ఉంచుకొని ఎవరు ఏ పార్టీలో ఉన్నా గ్రామ ప్రజలందరూ సోదర భావంతో మెలగాలన్నారు. ఒక పార్టీ కి చెందిన వ్యక్తులు కట్టిన ఫ్లెక్సీలు మరొక పార్టీకి చెందిన వ్యక్తులు చింపేయడం వంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో నిఘా ఉంచడమైనదని, ఇలాంటి ఘటనలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 15 (నిజం చెపుతాం న్యూస్ కడియం)

పర్యాటక , సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం రాజమహేంద్రవరం లో స్వగృహం లో కడియం మండలం జేగురుపాడు గ్రామ ఎంపీటీసీ జనసేన నాయకులు నాగిరెడ్డి రామకృష్ణ మినిస్టర్ కందుల దుర్గేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకెను అందచేసి, అభినందనలు తెలిపారు.

## వినుకొండ నియోజకవర్గంలో బలహీన వర్గాలపై దాడులు జరుగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలి

**నియోజకవర్గంలో జరుగుతున్న దాడుల నియంత్రణకు కమిటీ ఏర్పాటు**




వినుకొండ జూన్ 15 (నిజం చెపుతాం) వినుకొండ నియోజకవర్గంలో బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకుని నియంత్రణ చేయాలని బహుజన డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, వామపక్షాలు రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ ఎంఎల్ లేబరేషన్ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ టి యు కార్యదర్శి ఎస్కె ఫిరోజ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల అనంతరం వినుకొండ నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో దళితులు బీసీలు, ఎస్టీలపై దాడులు జరగడం జరిగాయని ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అధికార, భూస్వామ్య అహంకారంతో పేదలపై దాడులు జరగటం చాలా విచారకరమైన విషయం అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో లక్ష మందికి పైగా పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఓట్లు వేసినటువంటి పరిస్థితి ఉన్నదని భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులో భాగంగా ఎవరికి ఇష్టం వచ్చిన వారికి స్వేచ్ఛగా ఓటు హక్కు వేసుకోవచ్చని కానీ మీరు ఫలానా పార్టీకి ఓటేశారని మా పార్టీకి ఓటే లేదని చెప్పి దాడులు చేయటం అనేది సరైన పద్ధతి కాదని అన్నారు. గతంలో కూడా ఇలాంటి పోకడల్ని కొనసాగించినటువంటి వైసీపీ ప్రభుత్వం ఈ ఎన్నికల్లో వారికి ప్రాణాలు తగిన విధంగా వ్యతిరేఖ ఓటు వేసి బుద్ధి చెప్పారని ఈనాటి పాలకవర్గాలు అదే విధానం కొనసాగిస్తే అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ నియోజకవర్గంలో సమర్థవంతమైన ప్రతిపక్ష పార్టీ లేదని ఇకనుంచి దాడులు నియంత్రణ చేయాలని లేదంటే సీపీఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ పేదల పక్షాన అణగారిన వర్గాల తరఫున ప్రశ్నిస్తూ పేదవర్గాలన్నిటిని ఐక్యపరిచి ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని, ఇప్పటికైనా పాలకవర్గాలు గమనించి ఈ దాడులను ఆపాలని అలా కాకుండా దాడులు కొనసాగితే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి వచ్చిందని తెలిపారు. ఎన్నికల అనంతరం జరిగిన దాడిలో బొల్లాపల్లి ఏల్చూరు కొండ్రముట్ల శానంపూడి ఇంకా అనేక గ్రామాల్లో పథకం ప్రకారం దాడులు జరిగాయని అన్నారు. ఈ నియోజకవర్గంలో అగ్రకులాల వాళ్ళు వారికి నచ్చిన పార్టీలకు ఓటేస్తే వారి పైన ఎందుకు దాడులు చేయలేదని కేవలం దళితులు ఎస్టీ, ఎస్సీ, బీసీలు మైనార్టీల పైన దాడులు చేయటమంటే ఇది అగ్రకుల అహంకారానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలని ప్రజా సంఘాలను కలుపుకొని బహుజన డెమొక్రటిక్ ఫ్రంట్ ని మరింత విస్తృత పరిచి పేదలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్న మాట్లాడుతూ ఈ నియోజకవర్గం శాంతియుతంగా జీవనం గడపాలని ఓటు వేయలేదని కారణంతో దళితులపై దాడులు చేయటము సరైన పద్ధతి కాదని దాడులు జరిగిన గ్రామాలను ఒక కమిటీగా వెళ్లి విచారించి ఆ నివేదికని ప్రభుత్వానికి తెలియపరిచి ఈ ఫ్రంట్ తరఫున వినుకొండలో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఆర్కే నాయుడు మాట్లాడుతూ ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో జరిగిన దాడులు మంచి పద్ధతి కాదని అధికార పార్టీ వారు దీన్ని వెంటనే అరికట్టాలని పోలీసు వ్యవస్థ సమర్థతగా పనిచేస్తే ఈ దాడులు జరగవని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు పొల్లపాటి భాస్కర్ సంగం ప్రసాద్ మునగపాటి ప్రసాద్ ధూపాటి నాని కామా వెంకటేశ్వర్లు చిన్న కృష్ణయ్య ఎస్కే బాబు, రమేషు, కోటయ్య నాగేశ్వరరావు, సుధాకర్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం బహుజన డెమోక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్ గా రెడ్డి బోయిన ప్రసన్న కుమార్, కోకన్వీనర్ గా నాని ఎస్ కే ఫిరోజ్ భాస్కర్ సంఘం దుర్గాప్రసాద్, పార్వతీపురం వెంకటేశ్వర్లు, రమేష్ ఆర్కే నాయుడు, సుధాకర్ మరో 15 మందితో కమిటీని ఏర్పాటు చేశారు.

## వినుకొండలో సోమవారం ఆవులను వధిస్తే చర్యలు తప్పవు



**వినుకొండ మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి**

వినుకొండ టౌన్ జూన్ 15 (నిజం చెపుతాం) రానున్న సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను వధించడం ప్రభుత్వం నేరంగా పరిగణిస్తుందని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వినుకొండ మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి తెలియజేశారు. 1977 వ సంవత్సర ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం మరియు పశు సంరక్షణ చట్టము ఎ.పి. యాక్ట్ నెం. 11/1977, తేది 19.12.1976 ప్రకారము 17వ తేది సోమవారము బక్రీదు పర్వదినం సందర్భముగా ఆవులను వధించడం నిషేధంగా తెలిపారు. ఈ విషయములో పల్నాడు జిల్లా కలెక్టరు కఠిన చర్యలకు ఆదేశములు జారీ చేశారని రానున్న సోమవారం బక్రీద్ పర్వదినంతో పాటు ఏ రోజులోనైనా ఆవులు, గర్భం దాల్చిన ఆవులను, దూడలను, ఉపయోగకరమైన ఇతర పశువులను వధించుటకు అనుమతించకూడదని సుప్రీమ్ కోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నదని అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

వినుకొండ పురపాలక సంఘ పరిధిలోని మసీదు మత పెద్దలకు, అన్ని మాంస వ్యాపారస్తులు 17వ తేదీ బక్రీదు పర్వదిన సందర్భముగా ఆవులను, గర్భం దాల్చిన ఆవులను, దూడలను, ఉపయోగకరమైన ఏ ఇతర పశువులను వధించరాదని మున్సిపల్ కమిషనర్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే వారి పై పురపాలక చట్టం 1965 సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోవలసి ఉంటుందని కమిషనర్ తెలిపారు.

## దశల వారీగా రుణమాఫీ?

### - సీఎం రేవంత్ కేసీఆర్ ను ఫాలో అవుతారా?




కల్వకుర్తి జూన్ 15 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-జులై 15 నుంచి దశలవారీగా రుణమాఫీ చేయనుందట రేవంత్ సర్కార్. ఆగస్టు 15లోగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి ప్రభుత్వం పలు మార్గాలు అన్వేషిస్తుంది.జులై 15 నుంచి రూ. 50వేల లోపు, ఆ తర్వాత రూ. 75వేలు, రూ. లక్ష ఇలా పెంచుతూ బ్యాంకులకు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తోంది. రైతుల్లో 70% మందికి రూ. లక్ష లోపు రుణం ఉన్నట్లు అంచనా. తొలి దశలో వీరికి మాఫీ చేసి మిగిలిన వారికి ఆగస్టు 15లోగా జమ చేయాలనే అంశంపైనా చర్చ సాగుతోంది.నిధుల లభ్యత పై స్పష్టత వచ్చాక అర్హుల గుర్తింపు ప్రక్రియ మొదలవుతుందట. ఇక అటు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా పథకాలకు 2 నెలల్లో రూ. 30 వేల కోట్లు అవసరమని ప్రభుత్వ అంచనా. ఆగస్టు లోగా ఆ మేర రుణాలు తీసుకుంటేనే స్కీమ్ ల అమలు సాధ్యమని సమాచారం. బాండ్ల విక్రయం ద్వారా అప్పు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే ఏప్రిల్, మేలో రూ. 8,246 కోట్లు సేకరించగా మరో రూ. 2వేల కోట్లు 3 రోజుల్లో తీసుకోనుంది. ఈ ఏడాది కోటాలో మరో రూ. 30 వేల కోట్లు తీసుకునేందుకు ఆర్బీఐ అంగీకరిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## 16 నా దేశవ్యాప్తంగా సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలు




కల్వకుర్తి జూన్ 15 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చేపుతాం ):-దేశవ్యాప్తంగా జూన్ 16వ తేదీన సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలు. దేశవ్యాప్తంగా ఆదివారం యు.పి.ఎస్.సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుంది. ఉదయం 9.30 నుంచి ఉ.11.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు పేపర్-2 పరీక్షను నిర్వహించనున్నారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందే చేరుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది.అడ్మిట్ కార్డుతో పాటు ఏదైనా ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డును అభ్యర్థులు తీసుకెళ్లాలి. అని యూపీఎస్సీ బోర్డ్ నిర్ణయించింది. విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు కేటాయించినట్లు తెలిపారు.

## 'మేం పరీక్ష రాయం' అంటూ మెజార్టీ ఆశ కార్యకర్తలు తేల్చి చెప్తున్నారు



కల్వకుర్తి జూన్ 15 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-రాష్ట్రంలో ఆశ కార్యకర్తలకు సర్టిఫికేషన్ కోసం నిర్వహించే పరీక్షపై తీవ్ర గందరగోళం నెలకొంది.'మేం పరీక్ష రాయం' అంటూ మెజార్టీ ఆశ కార్యకర్తలు తేల్చి చెప్తున్నారు. పరీక్ష వద్దంటూ ఏకంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేశారు. వైద్యారోగ్య శాఖ మాత్రం ఆశ కార్యకర్తలకు ఈ పరీక్ష తప్పనిసరి కాదని చెప్తున్నది. కేంద్ర ప్రభుత్వమే సర్టిఫికేషన్ కోర్సు నిర్వహించాలని సూచించిందని పేర్కొన్నది. ఆర్ఎంఎన్సీహెచ్ఎన్, ఎన్సీడీ పై ఒకటి, పాలియేటివ్ కేర్ పై మరో పరీక్ష ఉంటుందని చెప్తున్నది. ఇందులో ఉత్తీర్ణులైనవారికి రూ.5వేల నగదు బహుమతి ఇస్తున్నట్టు వైద్యశాఖ చెప్తున్నది. ఆసక్తి ఉన్నవారి నుంచి మాత్రమే పేర్లు తీసుకుంటున్నామని స్పష్టం చేసింది.అవగాహన కల్పించడంలో విఫలం రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది ఆశ కార్యకర్తలు ఉన్నారు. వారికి గతంలో ప్రతి ఆరు నెలలకోసారి శిక్షణనిచ్చేవారు. ఇప్పుడు పరీక్ష రాయాలని చెప్తుండటంతో ఆందోళన మొదలైంది. ఈ పరీక్ష తప్పనిసరి కాదని వివరించడంలో వైద్యశాఖ విఫలమైంది.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15,( నిజం న్యూస్)కాప్రా డివిజన్ పరిధిలోని అరుణ్ నగర్ వినాయక్ నగర్ ఫేస్ -3 లో 40 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పనుల్లో జాప్యం జరిగింది అని నియోజక వర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, డీజీమ్ సతీష్ ,ఏ ఈ రోహిత్ కాలనీల అధ్యక్షులు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల నియమకాలు పొందిన అభ్యర్థులకు సత్వరమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం పోస్టింగ్స్ ఇవ్వాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలవాలి**

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి విజ్ఞప్తి,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15,( నిజం న్యూస్)గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులకు ఇంకా కొలువులు ఇవ్వలేదని, ఉద్యోగ నియామక పత్రాలు అందుకొని దాదాపు నాలుగునెలలు కావొస్తున్నా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని, సత్వరమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి ర్యాలీగా ప్లకార్డులు చేతబూని వై జంక్షన్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ, తెలంగాణ గురుకుల విద్యాసంస్థల సొసైటీల పరిధిలో 9వేలకు పైబడి ఉద్యోగాల భర్తీకి అర్హత పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను ప్రకటించిన తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు (టీఆర్ ఈఐఆర్బీ) 8,600 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసిందన్నారు. ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ), ఫిజికల్ డైరెక్టర్(పిడీ), లైబ్రేరియన్, జూనియర్ లెక్చరర్ (జేఎల్), డిగ్రీ లెక్చరర్(డీఎల్) కేటగిరీల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నియామక పత్రాలు ఇచ్చేందుకు గురుకులబోర్డు చర్యలు చేపట్టిందని, ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దాదాపు 7,100 మందికి రెండు దఫాలుగా నియామక పత్రాలు అందజేసిందన్నారు. నియామకపత్రాలు అందించిన వారికి ముందుగా పోస్టింగ్ ఇవ్వాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు. సర్వీసులో వ్యత్యాసం నెలకొంటుందనే భావన, మరోవైపు కౌన్సెలింగ్లో నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు వెనక్కి తగ్గారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పూర్తిస్థాయిలో నియామక పత్రాలు ఇచ్చిన తర్వాత పోస్టు కేటగిరీల వారీగా కౌన్సెలింగ్ నిర్వహించి మెరిట్ ప్రాధాన్యత క్రమంలో పోస్టింగ్ ఇచ్చేందుకు సొసైటీలు నిర్ణయించాయన్నారు. జూన్ 6వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ తొలగిపోవడంతో పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని అభ్యర్థులు భావించారని, కానీ కోడ్ ముగిసి పదిరోజులు కావొస్తున్నా... గురుకుల బోర్డు నుంచి ఎలాంటి ఉలుకూపలుకూ లేకపోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు 10 సంవత్సరాలుగా కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకొని పరీక్షలు రాసి ఎగ్జామ్ పాస్ అయి ఉద్యోగం పొందారన్నారు. కానీ, విద్యా సంవత్సరం ప్రారంభమైనా ఇప్పటివరకు ప్లేస్మెంట్ ఇవ్వకపోవడం హేయమైన చర్య అన్నారు. ఆయా ఉద్యోగులు నాలుగు నెలలుగా పోస్టింగ్ ల కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని అన్నారు. త్వరగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. కొంత మంది వారి పిల్లలను ఎక్కడ ఏ పాఠశాలలో వేయాలో ఎక్కడ అడ్మిషన్స్ తీసుకోవాలో తెలియని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అటు ప్రైవేటు జాబులలో జాయిన్ కాలేక వచ్చిన ఉద్యోగానికి పోస్టింగ్ లేక కుటుంబాన్ని నడపడానికి డబ్బులు లేక అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అభ్యర్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, నేతలు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, వంశీ, బాలు, నాగరాజు,విశాల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తాం

**- నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకై కృషి చేస్తా - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**



కల్వకుర్తి వెల్దండ మండలం జూన్ 15 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ): వెల్దండ మండలం పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయంతో పాటు,పోచమ్మ తండలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. పర్యటనలో బాగంగా పోతేపల్లి గ్రామంతో పాటు పోచమ్మ తండా లో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.పోతేపల్లి గ్రామ సర్పంచ్, గ్రామస్తుల కోరిక మేరకు నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.దేవాలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తానని,అలాగే త్రాగు నీటికోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు,అలాగే మండలం పరిధి లోని పోచమ్మ తండా లో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఇటీవల ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఇటీవలి నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహ ప్రతిష్ట చేసిన నూతన హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి స్వామి వారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ వంతుగా ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్న ఎప్పుడు అందుబాటులో ఉంటానని ముఖ్యంగా నిరుద్యోగ యువతని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగాల కల్పన పై తన వంతు కృషి చేస్తున్నానని.కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ముందు ముందు మా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,తండావాసులు మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహాయ సహకారాలు ఎప్పటికీ మరవలేనివి అని ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోతేపల్లి మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ,మాజి ఎంపీటీసీ కాడురాం నాయక్,తాండ మాజీ సర్పంచ్ మంగ్లి తాక్యానాయక్,ఉపసర్పంచ్ లక్ష్మణ్,ఆర్.అజిత్, తానేశ్,కిరణ్,రమేష్,రవి,రామ, తాకురాం,లాలు,విజయ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మరి పెల్లి కూడా భూగర్భ డ్రైనేజీ పైపులైను పరులను ప్రారంభించిన ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15, ( నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ మరిపెల్లిగూడ గ్రామంలో 15 ఫైనాన్స్ కమిషన్, మండల పరిషత్ నిధులు రెండు లక్షల రూపాయలతో గ్రామంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ సభ్యులు కందుల సరళ ముదిరాజ్ తో కలిసి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిగుకూరి మంగమ్మ, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్, వార్డు సభ్యులు లత,మాజీ ఎంపీటీసీ సభ్యులు కరుణాకర్, నాయకులు గొంగళ్ల బాలేష్, ఏఈ వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సుదర్శన్,మహేందర్,భాస్కర్ గౌడ్,సాయి, చెందు, శ్వర్,మల్లేష్,సంతోష్,గుండె నరేష్, అజయ్ యాదవ్, శివ నాయక్, వీర రెడ్డి, సాయిలు, అశోక్ గౌడ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు గెలుపు కై ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకున్న తెలుగుదేశం నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15, ( నిజం న్యూస్)ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే ఉప్పల్ బీరప్ప గడ్డలోని మండే మార్కెట్ లోని హనుమాన్ దేవాలయంలో 11 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్న, శనివారం మొక్కును తీర్చిన ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ టిడిపి నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, మౌళాళి, శివ కే.పి, రామ కృష్ణ, డాక్టర్ రామ్ బాబు మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## రామంతపూర్ డివిజన్లో నెలకొన్న సమస్యల పైన జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్, బండారు శ్రీవాణి వెంకట్రావు




వర్షాకాలం కారణంగా రామంతపూర్ లోని పలు కాలనీలు భరత్ నగర్ రోడ్ నెంబర్ 2, రోడ్ నెంబర్ 3 గురించి శ్రీనివాసపురం లో సీసీ రోడ్డు, స్ట్రాం వాటర్ డ్రైన్, ఇంద్రనగర్ మెట్ల గల్లీ రోడ్డు, శాంతినగర్ డ్రైన్, మరియు తదితర కాలనీలలో నెలకొన్నటువంటి సమస్యల పైన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ ని కలిసి పైన తెలిపిన సమస్యల పైన వినతి పత్రం ఇచ్చి చర్చించారు. దానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి తొందర్లో రామంతపూర్ డివిజన్లో వచ్చి పైన తెలిపిన సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. వారితోపాటు ఎస్ ఈ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

**- ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్రెడ్డి,**






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15,( నిజం న్యూస్)ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు, కార్పొరేటుకు ధీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితా పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. శనివారం ఉప్పల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజితా పరమేశ్వర్రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఈ సందర్భంగా రజితా పరమేశ్వర్రెడ్డి సూచించారు. పాఠశాలలో శుభ్రమైన మంచినీరు విద్యార్థులకు అందించేలా చూడాలన్నారు. కురుస్తున్న వర్షాలతో పాఠశాల పరిసరాలను సైతం శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు , టీచర్స్ శ్రీనయ్య , ఎల్జబెత్ , పి . వెంకట్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లక్ష్మణ్ రావు, కె వి విజయ లక్ష్మి , ప్రేమ్ కుమార్, ఎస్-సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,అల్వల భాస్కర్, జనగాం విజయ అశ్విని కొమురమ్మ ,జనగాం రాజశ్రీ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 15,( నిజం న్యూస్) వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లా ల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజారిటీ తో గెలిచిన తీన్మార్ మల్లన్న ని క్యూ న్యూస్ ఆఫీస్ లో కలిసి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు,పార్టీ సీనియర్ నాయకులు, మహిళా విభాగం, ఎన్ ఎస్ యు ఐ , యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎస్ సి సెల్, ఎస్ టి సెల్,బీసీ సెల్, కిసాన్ సెల్, విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 15 (నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ సిక్తా పట్నాయక్ నియామితు లయ్యారు. పేట కలెక్టర్ గా పనిచేసిన కోయ శ్రీహర్ష పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ సిఎస్ శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పేట జిల్లాలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష తన మార్కు పాలనాలో అధికారులు ప్రజలతో మంచి అధికారిగా పేరు సంపాదించారు. 2014 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మొదట అదిలాబాద్ తర్వాత హనుమకొండ కలెక్టర్ గా పనిచేశారు. నారాయణపేట జిల్లా రెండవ మహిళ కలెక్టర్ గా సిక్తా పట్నాయక్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



ఇల్లందు జూన్ 15( నిజం న్యూస్) ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఈరోజు 15-06-2024 శనివారం ఉదయం 10.30 గంటలకు ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కార్యాలయం నందు కూరగాయల మార్కెట్ ఎదురుగా ప్రియతమ నాయకుడు, లిరాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి పుట్టినరోజు సందర్భంగా, ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్ర కోరం కనకయ్య ఆదేశానుసారం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. తదనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో, ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, పాలు, పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డేనియల్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ముందు ముందు ఇంకా పదవులు అవరోధించాలని ఆయురారోగ్యాలతో జీవించాలని వారి పరిపాలనలో తెలంగాణ అభివృద్ధి ముందుకు సాగాలని పట్టణ అధ్యక్షులు పేర్కొన్నారు..ఇట్టి కార్యక్రమానికి 24 వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు, మహిళా కమిటీ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## ఏజెన్సీ ప్రాంతాలలో రోటరీక్లబ్ సేవలు అభినందనీయం

**- మాజీ పార్లమెంటు సభ్యులు కేవీపీ రామచంద్ర**



భద్రాచలం జూన్ 15 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వంటి మారుమూల ఆదివాసి ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆదర్శప్రాయం అని మాజీ పార్లమెంటు సభ్యులు కెవిపి రామచంద్ర అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి యొక్క అవార్డ్స్ నైట్ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుతో కలిసి మాజీ పార్లమెంటు సభ్యులు కెవిపి రామచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిపి నీ భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరిచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా కేవీపీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఈ ప్రాంత ప్రజలకు రోటరీ క్లబ్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి మారుమూల వెనకబడ్డ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవా సంస్థలు చేసే సేవలు అమూల్యమైనవని అభిప్రాయపడ్డారు. రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా బూసి రెడ్డి శంకర్ రెడ్డి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి రోటరీ క్లబ్ సభ్యులు పోస్టల్ నాగేశ్వరరావు కె ఎం ఎల్ రమేష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న స్మశాన వాటికను కాపాడండి

**- గ్రామస్తుల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం**



చర్ల జూన్ 15 (నిజ%శీ% న్యూస్) మండలంలోని తేగడ గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీ పక్కన ఉన్న స్మశాన వాటిక ఆక్రమణలకు గురి అవుతుందని దానిని కాపాడాలని శనివారం ఎస్సీ కాలనీ గ్రామస్తులు తాసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటిక కొందరి ఆక్రమనలో కనుమరుగై పోతుందని అన్నారు. ఈ స్మశాన వాటికను ఎస్సీ కాలనీవాసులకు కొన్ని సంవత్సరాల నుండి వాడుకలో ఉన్నది గతంలో ఈ స్మశాన వాటిక ఆక్రమణలకు గురి అవుతున్నదని రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు ఇప్పటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపించలేద నీ ఆరోపించారు. మండలంలో పెరిగిపోతున్న మట్టి మాఫియా తో పాటు, స్మశాన వాటిక చుట్టుప్రక్కల ఉన్న రైతులు ఆక్రమించుకుంటూ స్మశాన వాటిక క నుమరుగయ్యే పరిస్థితికి తీసుకువచ్చారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశాన వాటికను ఆక్రమణ నుంచి కాపాడి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు .

## ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ముందుకు వెళ్లాలి

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి చందా మధు:**



జిల్లా ప్రతినిధి: జూన్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా కూడా రైతులకు ఇచ్చిన హామీలు (అన్ని వడ్లకు బోనస్, ఒకేసారి రుణమాఫీ, సీజన్ వారీగా రైతు భరోసా) మహాలక్ష్మి పథకం(మహిళలకు నెలకు 2500,)పెన్షన్ 4000 రూపాయలు ఇలా ముఖ్య మైన హామీలు నెరవేర్చాలని వందరోజుల పాలన వరకు అన్ని హామీలు నెరవేస్తామని చెప్పిన ప్రభుత్వం వాటిని నెరవేర్చాలని లేనిచో దీనిపై తెలుగుదేశం పార్టీ స్పందిస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

## మండల వ్యాప్తంగా ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు







బోనకల్ : జూన్ 15.( నిజం చెపుతాం) బోనకల్ మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మొదటిగా మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో మల్లు భట్టి విక్రమార్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇంకెన్నో ఉన్నత పదవులు అవరోదించాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాంతి నిలయంలోని దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తదనంతరం ఖమ్మం బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో రాష్ట్రంలోని సమస్యలను తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నాయకుడని, తమ నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని,కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కోఆప్షన్ షేక్ జమాలుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, సొసైటీ చైర్మన్, కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల నాయకులు నే చేబ్రోలు వెంకటేశ్వర్లు, షేక్ షాబిర్పాషా (జానీ), పాసంగలపాటి కోటేశ్వరరావు, వట్టి కుండ రామకృష్ణ, మాజీ సర్పంచ్ షేక్ సైదా నాయక్, జిల్లా నాయకులు బీపీ నాయక్, మైనేనీ నారాయణ, మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**భద్రాచలం...**

భద్రాద్రి




కొత్తగూడెంజిల్లా. శనివారం:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా. స్థానిక భద్రాచలం డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంప్ కార్యాలయం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రౌతు. నర్సింహారావు బంధం శ్రీనివాస్ గౌడ్ ,తమ్ముళ్ల వెంకటేశ్వరరావు (టీవీ),సుంకర. శేషగిరి రావు ,గానుగ రమణ ,సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ కుమార్,సేవాదల్ మండల అధ్యక్షులు శీలం రామ్మోహన్ రెడ్డి ,కాపుల శ్రీను (ఏసు) కోర్స చిట్టిబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు,చింతిరాల సుధీర్ హాలీమ్ , వాసిరెడ్డి సాంబాశివా రావు ,కొలపూడి వరుణ్ ,నాయుడు ఆర్టీసీ ఐ ఎన్ టి యు సి శ్యామల. శ్రీనివాస్ రావు,బీవీ ఆర్ ఆర్ సింగ్ ,మణిగ , నితిన్, అవినాష్ , స్వరూప్ సోషల్ మీడియా ఇంచార్జ్ సిద్ధి గణేష్.

## కార్మిక హక్కులను కాపాడుకోనుటకు ఉద్యమాలను తీవ్రతరం చేద్దాం

**- ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు అరెళ్లి క్రిష్ణ**




భద్రాచలం జూన్ 15 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ది:23-06-2024 నా ఇల్లందు పట్టణంలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ జరుగుతున్న విస్తృత ప్రచారంలో భాగంగా శనివారం ఇల్లందు పట్టణంలోని మున్సిపల్ కార్మికులతో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు అరెళ్ళి కృష్ణ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న అనేక కార్మిక హక్కులను పాలకులు కాలరాస్తూ కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయాలని చూస్తున్నారని, దానికి తోడుగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను వివిధ రంగాలను కార్పొరేట్లకు అప్పగిస్తూ ప్రభుత్వ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, అసంఘటిత కార్మికుల గురించి పాలకులకు కనీస ఆలోచన కూడా పోయిందని కాంట్రాక్ట్ వ్యవస్థలో మగ్గుతున్న కార్మికులను పరిమినెంట్ చేస్తామని గత ముఖ్య మంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలు ఊరించి కనీసం న్యాయం చేయలేదని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస మాట కూడా మాట్లాడటం లేదని కార్మికుని శ్రమ దోచుకుంటూ కార్పొరేటర్లాను బాగు చేస్తున్న ఈ ప్రభుత్వాలపై కార్మిక హక్కుల కోసం, వాటి రక్షణ కోసం పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని అందుకొరకు జరిగే ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కౌన్సిల్ ని విజయవంతం చేయాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి బి రాంసింగ్, జి ఎల్ బి కే ఎస్ జిల్లా నాయకుడు బి ఎన్ కాంతారావు నాయకులు రాములు, వెంకన్న, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో 50 వేల గల సామాన్లు అందజేత

**- డాన్ టూ డస్క్ ఇన్చార్జి శ్రీనివాస్ గుప్తా**





జిల్లా ప్రతినిధి: జూన్ 15 నిజం చెబుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు వాసవి క్లబ్, వాసవీ వనితా వైభవం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని డాన్ టూ డస్క్ ఇన్చార్జి శ్రీనివాస్ గుప్తా, ఐపీసీ బండారు నరసింహరావు లు అన్నారు. శనివారం మణుగూరులోని గుట్ట మల్లారం గాయత్రీ దేవి ఆలయ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ. 50వేల విలువైన 7 సమాజ సేవ కార్యక్రమాలను ప్రారంభించి బుగ్గ గ్రామ పంచాయతీకి, రేగులగండి గ్రామ పంచాయతీకి 15వేల విలువ చేసే రెండు వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ లు, నిరుపేదకు వ్యాపారం చేసుకుని ఆర్థిక పురోగతి సాధించేందుకు తోపుడు బండి తో పాటు, చిన్నారులకు పుస్తకాలు, కానిస్టేబుల్ కి రక్షణ కవచాలు, 10 మంది అంధులకు చేతి కర్రలు అందజేసి, నేత్ర అవయవ దానం కార్యక్రమం ప్రోత్సహించడం వంటి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను ప్రశంసించారు. మినీ మేడారం జాతరలో భక్తులకు అన్నదానం, మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలతో పాటు క్యాలెండర్ ఈవెంట్స్ నిర్వహించడం పట్ల అభినందించారు. సేవలు మరింత విస్తృతం చేసి నిరుపేదలకు అందే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మణుగూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇన్చార్జి శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానుంచి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్, వనితా వైభవం మణుగూరు అధ్యక్షులు కేసా రాజేంద్ర ప్రసాద్, బొగ్గవరపు అంజలి, శ్యామ్, చలపాటి నాగరాజు, పాల్వాయి వసుంధర, జోన్ చైర్మన్ శేషు బాబు, రీజినల్ ఛైర్మన్ విశ్వనాధ గుప్తా, రీజనల్ సెక్రటరీ పద్మజా, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ దింటకుర్తి బ్రహ్మయ్య, దోసపాటి లక్ష్మి, చిత్తలూరి రమేష్, ఉమ, సముద్రాల కృష్ణ మూర్తి తదితరులు ఉన్నారు.

## జాబ్ మేళా కు విశేష స్పందన

**- అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీ లు పాల్గొన్నాయి.**






భద్రాచలం జూన్ 15 నిజం చెబుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ,వారి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీ లు పాల్గొన్నాయి. మొత్తం (220) మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో (102) మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారు. వారిలో (92) మంది అపోలో ఫార్మసీ కి , (10) మంది సాయి అంజనా మోటార్స్ కి సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు అందించారు. అభ్యర్థులు హాజరు కావడం , ఎక్కువ మంది ఉద్యోగాలు పొందడం సంతోషం గా ఉంది విజేత వేల్పుల ,జిల్లా ఉపాధి కల్పనాధికారిణి. ఎన్నికల కోడ్ సందర్భం గా చాలా విరామ తర్వాత జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీ అభ్యర్థులు చాలా మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషం గా ఉంది. ఇకపై ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తాం.

## నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు, పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

**- ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి**

**- ప్రస్తుతం ఉన్న వారిని ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి.**

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ తో, నిరసన.**

**- యస్. భూపేందర్ జిల్లా ఉపాధ్యక్షులు**




భద్రాచలం జూన్ 15 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పొందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ-ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని,అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భూపేందర్ మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపైకేంద్రంస్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో స్కోర్ కార్డులు రద్దు చేసి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ- ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, చందు వర్ధన్, పవన్ , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





చర్ల జూన్ 15 ( నిజం న్యూస్) కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ . ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు నియోజకవర్గం టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు అనంతరం రక్త శిబిరం నిర్వహించి రక్తాన్ని దానం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి జడ్పిటిసి ఇర్ప శాంతా వైస్ ఎంపీపీ ముత్యాల స్వాతి బిఎసిఎస్ చైర్మన్ పరచూరి రవికుమార్ ఎంపీటీసీలు పద్మజ జ్యోతి నాయకులు బండార్ రామకృష్ణ విజయ నాయుడు తోట మల్ల వరప్రసాద్ సుందర్ సురేష్ సోడి చలపతి ఇర్ప శ్రీను భాస్కర్ రావు రామకృష్ణ సతీష్ సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావు కు.. ఘణ సన్మానం






చర్ల జూన్ 15 (నిజం న్యూస్) మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య సలహాదారులు కెవిపి రామచంద్ర రావు శనివారం సివికే రావు స్వగృహంలో ఆయనకు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదెం వీరయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వలస ఆదివాసీలకు కుల ఆదాయము ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే విధంగా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అనంతరం కాంగ్రెస్ పార్టీ సంబంధించిన గత వైభవాల గురించి ముచ్చటించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రౌతు నరసింహ రావు చింతిరాల సుధీర్ కుమార్ వరుణ్ వాసిరెడ్డి సాంబశివరావు సుంకరి శేషు కాంగ్రెస్ చర్ల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీమలమర్రి మురళీకృష్ణ చీమకుర్తి భద్రం తడికల లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ సిబ్బందికి ఆర్థిక సహాయం



మహేశ్వరం, జూన్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: నాగారం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు యశ్వ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని యశ్వ ఫౌండేషన్ చైర్మన్ నరేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. వారు గ్రామపంచాయతీలో చేస్తున్న పారిశుధ్య పనుల వలన గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డులు రావడం జరుగుతుందని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలని ఆయన పేర్కొన్నారు. పేద వర్గాలకు యశ్వ ఫౌండేషన్ ద్వారా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.

## వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆత్మీయంగా చూసుకోవాలి




పటాన్ చెరు జూన్ 15( నిజం చెపుతాం)వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆత్మీయంగా చూసుకోవాలని హెల్ప్‌ఏజ్ ఇండియా సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎల్లబోయిన సాంబరాజు అన్నారు వృద్ధులపై హింస వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా శనివారం పటాన్చెరువు మండల పరిధి పటేల్ గూడ లో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్లబోయిన సాంబరాజు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జూన్ 15 ను ప్రపంచ వృద్ధులపై హింస వేధింపుల నివారణ అవగాహన దినోత్సవంగా ప్రకటించింది అని అన్నారు.ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఏషియన్ పెయింట్స్ పటాన్చెరు వారి సహకారంతో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా గణనీయంగా పెరుగుతుంది అని పేర్కొన్నారు.ప్రతి ఆరుగురిలో ఒకరు 60 ఏళ్లు దాటిన వారు ఉంటున్నారు అని అన్నారు.అదే స్థాయిలో వృద్ధులపై హింస పెరుగుతుందనీ ఆందోళన వ్యక్తం చేశారు.కాబట్టి వృద్ధులపై జరిగే హింస తీవ్రమైన సామాజిక, ఆరోగ్య సమస్యగా మానవ హక్కుల ఉల్లంఘన గా భావించి ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలకు ఈ హింసను అరికట్టాలని ఆదేశించింన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు.వృద్ధులపై శారీరక,మానసిక,లైంగిక,ఆర్థిక హింసతోపాటు నిర్లక్ష్యంగా వదిలేయటం వంటి చర్యలకు పాల్పడుతున్నానని అన్నారు.వృద్ధులు సైతం మన తోటి మనుషులే వారికి అందరితోపాటు సమానమైన గౌరవం మర్యాదలు దక్కాలి పని డిమాండ్ చేశారు. వృద్ధులకు సరైన సామాజిక భద్రతా,ఆరోగ్య అవసరాలు తీర్చే పరిస్థితి లేదనీ అన్నారు. అత్యవసర విపత్తులు సమయంలో వృద్ధులు నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. పేదరికం,ఆకలి,అనారోగ్యం,పెరిగిన ధరల వల్ల వృద్ధుల అవసరాలు తీర్చటం భారంగా భావించే పిల్లలు వృద్ధులను అనాధలుగా రోడ్లపై వదిలేస్తున్నారనారు. కాబట్టి మరింత మెరుగైన సామాజిక భద్రత పథకాలను రూపొందించవలసిన అవసరం ఉంది ఉందని అన్నారు.వృద్ధులపై హింసను అరికట్టడానికి సామాజికంగా,మానసికంగా వారికి భరోసా ఇవ్వటానికి ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి అని తెలిపారు.పిల్లల ఎదుగుదలకి సమాజాభివృద్ధికి వృద్ధులు అనేక త్యాగాలు చేసి శ్రమ ను దార పోశారు అని అన్నారు.ఈ జీవిత చరమాంకంలో వారికి సరైన సౌకర్యాలను, ప్రేమను అందిస్తూ గౌరవ మర్యాదలతో చూసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందినీ అన్నారు.హింస లేని వాతావరణంలో జీవించే కనీస మానవ హక్కు వృద్ధులకు ఉందనేది గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది డాక్టర్ తోట అర్జున్ కుమార్ రెడ్డి,ఎం.డి అయాజుద్దీన్,శ్రీకాంత్ పాటిల్ పాల్గొన్నారు. అలానే పటేల్ గుడా గ్రామ ప్రజలు పి.శంకరమ్మ,వై నరసింహులు, అనసూయ,బి. రేణుక, షేక్ మహబూబ్,కాసాల మణెమ్మ,సలీమా బేగం మొదలగునవారు పాల్గొన్నారు.

## అమ్మ ను కోల్పోయిన మానస పేరుమీద రూ.లక్ష 37వేల రూపాయలు బ్యాంకులో పిక్స్ డు డిపాజిట్

**- శ్రీనివాస్ జిల్లా అద్యక్షులు"అనే మన వాట్సప్ గ్రూప్ ద్వారా అందించనున్న సహాయం.**

**- అమ్మను కోల్పోయి అనాధగా మారిన కురవి గ్రామానికి చెందిన మానస పరిస్థితి తెలుసుకొని మానవత్వంతో స్పందించి..,ఆర్థికసహాయం చేసిన ప్రతి ఒక్కరికీ వందనం.**



కురవి,నిజంచెపుతాం,జూన్,15:అమ్మ ను కోల్పోయిన మానస పేరుమీద రూ.లక్ష 37వేల రూపాయలు బ్యాంకులో పిక్స్ డు డిపాజిట్ చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.అనంతరం శ్రీనివాస్ జిల్లా అద్యక్షులు"అనే మన వాట్సప్ గ్రూప్ ద్వారా అందించనున్న సహాయం అమ్మను కోల్పోయి అనాధగా మారిన కురవి గ్రామానికి చెందిన మానస పరిస్థితి తెలుసుకొని మానవత్వంతో స్పందించి..,ఆర్థికసహాయం చేసిన ప్రతి ఒక్కరికీ వందనం లు తెలిపినారు.కురవిలోని ఏపిజివిబిలో రూ.1,37,000/- అక్షరాలు ఒకలక్ష ముప్పైఏడువేల రూపాయలు పిక్స్ డిపాజిట్ చేశామన్నారు.ఈ..పిక్స్ డిపాజిట్ బాండ్ ను మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ప్రధానకార్యదర్శి విరాహత్ అలీ గారి చేతులమీదుగా మానస కు త్వరలోనే అందజేయడం జరుగుతుంది.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ బదిలీ

**- గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసిన పిఓ..**



భద్రాచలం జూన్ 15 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రతీక్ జైన్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను వెలువరించింది. సుదీర్ఘకాలం పాటు ఆదివాసి ప్రాంతంలోని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహించిన ప్రతిక్ జైన్ ఆదివాసి మరియు కొండారెడ్డి ల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ప్రధానంగా ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కాపాడటం తో పాటు వారికి ఉపాధి కల్పన కె పెద్దపీట వేశారని చెప్పాలి. ఆదివాసి మహిళలను స్వయం శక్తితో ఎదగాలన్న లక్ష్యంతో గిరి బజార్లు ఏర్పాటు చేయడమే కాక సబ్బులు షాంపులు వంటి కాస్మోటిక్ తయారీలో ప్రత్యేక శిక్షణ ఇప్పించి ఆదివాసి మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి స్వయం ఉపాధిని కల్పించారు.

## హత్య కేసు నిందితుల అరెస్ట్.. రిమాండుకు తరలింపు

- **24 గంటల్లోనే కేసును ఛేదించిన చేవెళ్ల పోలీసులు**
- **వివరాలు వెల్లడించిన సీఐ లక్ష్మారెడ్డి**



చేవెళ్ల, జూన్15 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శుక్రవారం రుల్లాఖాన్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ హత్య జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈమేరకు శనివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ ప్రదీప్ కుమార్, పోలీసు సిబ్బందితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బ్రతుకుదెరువు నిమిత్తం రుల్లా ఖాన్(58) అలియాస్ సలీం ఖాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి గత 15 సంవత్సరాల క్రితం నగరంలోని మలక్పేట్ కు వెళ్లి నివాసం ఉంటున్నారు. రుల్లాఖాన్ అప్పుడప్పుడు పొలం పనుల కోసం తన స్వగ్రామం అయినా తంగడపల్లి గ్రామానికి వస్తుండేవాడు. అయితే గత నెల రోజుల క్రితం తను కుటుంబ సభ్యులతో కలిసి తంగడపల్లికి వచ్చారు. 15 రోజులు గ్రామంలో ఉన్న తర్వాత తన భార్య ముగ్గురు పిల్లలు మలక్పేట్ కు వెళ్లిపోయారు. పని ఉండడం చేత తను మాత్రం గ్రామంలోనే ఉండిపోయాడు. అయితే గత కొద్ది రోజులుగా తన మేనల్లుడు ఖాజాపాషా ఇద్దరు మేనమామలతో వారికి ఉన్న భూమిలో నుండి కొంత భూమిని తమకు ఇవ్వాలని అడిగాడు. దానికి సంబంధించి ఖాజాపాషా దాదాపు 8 నెలల క్రితం తంగడపల్లి గ్రామ సర్పంచ్ సమక్షంలో పంచాయతీ పెట్టాడు. అట్టి పంచాయితీలో తన పెద్ద మామ అన్వర్ ఖాన్ తనవంతుగా ఖాజాపాషాకు భూమికి బదులుగా 14 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. అయితే ఖాజాపాషా రుల్లాఖాన్ తో పెద్ద మామ 14 లక్షలు రూపాయలు ఇస్తానన్నాడు కదా నీవు కూడా ఇవ్వు అని అడిగాడు. దానికి రుల్లాఖాన్ ఎంత డబ్బు ఇస్తాడో చెప్పకుండా ఎంతో కొంత ఇస్తానులే అని చెప్పాడు. ఆ తర్వాత ఖాజాపాషా పలుమార్లు రుల్లాఖాన్ తో తనకు డబ్బులు లేదా కొంత పొలం అయినా ఇవ్వమని గొడవపడ్డాడు. దానికి రుల్లాఖాన్ పొలం ఇవ్వను కానీ లక్ష లేదా రెండు లక్షల రూపాయలు ఇస్తానని చెప్పాడు. తనకు ఎక్కువ డబ్బులు కావాలని ఖాజాపాషా కొరగా రుల్లాఖాన్ తనను నానా భూతుమాటలు తిట్టాడు. దాంతో ఖాజాపాషా రుల్లాఖాన్ పైన కక్ష పెంచుకొని తనను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నాడు. సమయం కోసం ఎదురుచూస్తుండగా రుల్లాఖాన్ ఒక్కడే తంగడపల్లిలోనే ఉంటున్నాడని తెలిసింది. అదే అదునుగా భావించి తనను చంపాలని నిర్ణయించుకొని, ఇంట్లో ఉన్న కత్తిని తన స్కూటీలో(%ూా2812+%1742) పెట్టుకొన్నాడు. ఆ తర్వాత నగరంలోని జీర్రాలో ఉండే తన చిన్ననాటి స్నేహితుడు షేక్ ముస్తఫా, దారుసలం, గోలేఖబాద్ లో ఉండే మరో స్నేహితుడు అప్సర్ లను మేనమామను చంపడానికి సహాయం కోరాడు. దానికి వారు ఒప్పుకున్నారు. ముగ్గురు కలిసి జిర్రాలోని ఖాజాపాషా ఇంట్లో మద్యం సేవించారు. గురువారం రాత్రి 9 గంటలకు జిర్రా నుండి బయలుదేరి రాత్రి 11 గంటల సమయానికి తంగడపల్లి గ్రామానికి చేరుకున్నారు. ముగ్గురు కలిసి రుల్లాఖాన్ ఇంటికి వెళ్లగా అప్పటికి తను మేల్కొనే ఉన్నాడు. రుల్లాఖాన్ కు కనబడకుండా తన వెంట తెచ్చుకున్న కత్తితో ఖాజాపాషా తన స్నేహితులతో కలిసి ఇంట్లోకి వెళ్లిన తర్వాత మరోసారి రుల్లాఖాన్ ను భూమి గురించి అడగగా, తర్వాత మాట్లాడుకుందాం నిద్రపోమని చెప్పి పడుకున్నాడు. తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో ఖాజాపాషా తన వెంట తెచ్చుకున్న కత్తితో నిద్రపోతున్న రుల్లాఖాన్ కడుపులో రెండు మూడు సార్లు పొడిచాడు. పొడవగానే నిద్రలో నుండి మేల్కొన రుల్లాఖాన్ అరవబోతుండగానే ముస్తఫా తన నోరు మూసి పట్టుకున్నాడు. ఆలస్యం చేస్తే రుల్లాఖాన్ ఎక్కడ అరుస్తాడోనని భయపడి ఖాజాపాషా కత్తితో ఎక్కడపడితే అక్కడ విచక్షణహితంగా పొడిచాడు. దాంతో రుల్లాఖాన్ మంచానికి ఇంటి గోడకు మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బోర్లపడి చనిపోయాడు. కేసు దర్యాప్తు చేపట్టిన 24 గంటల్లోనే కేసును ఛేదించి నిందితులను పట్టుకొని విచారించగా వారే హత్య చేసినట్లు అంగీకరించడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

## గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**- పైళ్ళ ఆశయ్య డిమాండ్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్:15 (నిజం చెపుతాం) చెన్నూరు మండలం రాజన్న కాలనీలో గుడిసె వాసుల జనరల్ బాడీ సమావేశంలో నాగజ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశయ్య గారు హాజరై మాట్లాడుతూ పేదలు 14 నెలలుగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని పోరాటం చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అక్కడే నివసిస్తూ, నిత్యం గుడిసె కేంద్రం నుంచి పనులకు వెళ్తున్నారని, గత ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని,ఇప్పుడున్న ప్రభుత్వం గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. బోడంకి చందు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలు గుడిసెల్లో వర్షానికి, ఎండకు, చలికితట్టుకొని గుడిసె వేసుకొని అక్కడే నివసిస్తూ, అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కనీసం మౌలిక సదుపాయాలు బోర్లు,కరెంటు,రోడ్డు నిర్మించి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమ%శీ%లో గుడిసెల పోరాట కమిటీ సభ్యులు ఉమారాణి, సమ్మక్క, సరిత, చంద్రన్న,కుమార్,రాజేశ్వరి, రేణుక, సహన బేగం, బుధ అక్క, రమాదేవి,జమున,శ్రావణ్, యామిని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జడ్పీటీసీ నాగం కుమార్ జన్మదిన వేడుకలు




వేములవాడ, జూన్ 15,(నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ ఐకాన్, చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా రాజన్న ఆలయంలో కోడెను కట్టేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ముందు భాగంలో కేక్ కట్ చేసి భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, యూత్ ఐకాన్ గా పిలవబడే నాగం కుమార్ జన్మదిన వేడుకలు మొట్టమొదటిసారిగా వేములవాడలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లాలో ఒకే ఒక్క ప్రతిపక్ష పార్టీ జడ్పీటీసిగా ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు నాగం అని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఒకే జెండా కింద పని చేస్తూ, ఎన్ని ఆటంకాలు ఎదురైన,ఎత్తిన జెండాను దించకుండా, అంచెలంచెలుగా ఎదిగిన ఆయన నేటి యువతకు ఎంతో స్ఫూర్తి అని, రాబోయే రోజుల్లో నాగం మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించి, ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్,జోగపూర్ ఎంపీటీసీ మ్యాకల గణేష్,దూది శ్రీనివాస్ రెడ్డి,నాగం గణేష్,కట్కూరి రాజు,మెరుపుల వెంకటేష్,రాము,తిరుపతి, ఎడ్మల ఆదిత్య రెడ్డి,వెంకటేష్,చిట్ల శ్రీనివాస్,ప్రసాద్,సలీమ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ లీగల్ అడ్వైజర్ గా నన్ను నియమించి నందుకు కృతజ్ఞతలు

**- బొద్దుల రాజేష్ న్యాయవాది:**



తంగళ్లపల్లి, జూన్ 15, (నిజం చెపుతా%శీ%)హ్యూమన్ రైట్స్%ౌ% ఆంటీ కరప్షన్ అసోసియేషన్ కు తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన బొద్దుల రాజేష్ న్యాయవాది ని రాజన్న సిరిసిల్ల జిల్లాకు లీగల్ అడ్వైజర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందుకు సహకరించిన పెద్దలు ఎంఆర్ 9 న్యూస్ తెలుగు గుండా రెడ్డి మల్లికార్జున్ రెడ్డి కి, సంస్థ పెద్దలకు న్యాయవాది బొద్దుల రాజేష్ ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## బోర్ మోటర్ ప్రారంభం



తంగళ్లపల్లి జూన్15, (నిజం చెపుతా%శీ%) తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామంలో స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో శ్రీకృష్ణయాదవ సంక్షేమ సంఘానికి బోర్ మోటార్ సాంక్షన్ చేయించి శనివారం ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి పూర్మణి మంజుల లింగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ప్రవీన్ టోని, పెద్దూరి తిరుపతి, గుగ్గిళ్ల భరత్, స్థానిక గ్రామ కాంగ్రెస్ నేతలు, శ్రీకృష్ణయాదవ సంఘ సభ్యులు, తధితరులు పాల్గోన్నారు.

## డిప్యూటీ సీఎం కలిసిన రాష్ట్ర కార్మిక నాయకుడు వి.వరప్రసాద్ రెడ్డి

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘన సన్మానం**



జిన్నారం జూన్ 15 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ యువత నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి శనివారం నగరంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని వరప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి:ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు జూన్15 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . మార్కెట్ యార్డులో 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు మార్కెట్ ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏడి మాధవరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మర్రి రాఘవయ్య జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరం నిర్వహించిన కార్మికులు.**




బోనకల్ :జూన్ 15 . నిజం చెపుతా%శీ%) ఎన్ ఎఫ్ ఐ ఆర్ జనరల్ సెక్రటరీ మరియు ఎస్ ఇ ఆర్ ఇ ఎస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య 89 వ పుట్టినరోజు జన్మదిన వేడుకలు మధిర బ్రాంచ్ కార్మికులు ఆధ్వర్యంలో బోనకల్ రైల్వే స్టేషన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ విజయవాడ వారు నిర్వర్తించిన రక్తదాన శిబిరానికి సుమారు 50 మంది కార్మికులు హాజరై ప్రియతమ నాయకుడు మర్రి రాఘవయ్య ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, పలువురి జీవితాలను నిలబెట్టడానికి ముఖ్యమైన రక్తాన్ని వారు దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.డి. ఏ.ఎన్ మధిర మరియు భద్రాచలం రోడ్ సెక్రటరీ జేమ్స్ పాల్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర బ్రాంచ్ సెక్రటరీ అనిల్ కుమార్ మరియు చైర్మన్ కాశిరెడ్డి మిగిలిన ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఖాతాదారునికి ప్రమాద బీమా లక్ష రూపాయల చెక్కు అందజేత

**- ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, వేములవాడ**



వేములవాడ, జూన్ 15,(నిజం చెపుతాం) ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, వేములవాడ శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో, ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారుడైన చింతలతనం రాజలింగం మొక్క కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల చెక్కును పంపిణీ చేశారు. మృతులకి ది గాయత్రి కో-ఆపరేటివ్ ఐర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా నామిని అయిన అతని కొడుకు చింతలతనం లింగమూర్తి కి 1లక్ష రూపాయల చెక్కును అది శ్రీనివాస్ వేములవాడనియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ మరియు ఎ.జి.ఎమ్ శ్రీ సి.హెచ్ వంశీ కృష్ణ, బ్రాంచి మేనేజర్ జి. గజేంద్ర చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్లో టిడిపి విజయం

**● మున్సిపల్, ఎమ్మార్వో, పోలీస్ కార్యాలయంలో స్వీట్లు అందజేసిన టిడిపి నాయకులు వసునూరి సన్నీ**

**● బాబు శపదాన్ని నెరవేర్చినందుకు ఆంధ్ర ప్రజలకు కృతజ్ఞతలు - సన్నీ**

**● తెలంగాణలో టిడిపి, నారా, నందమూరి అభిమానులు క్రియాశీలక రాజకీయాల్లో ముందుకు రావాలి - సన్నీ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15,( నిజం న్యూస్) టిడిపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఘనవిజయం సాధించి ఎన్డీఏ కూటమి లో కీలకంగా మారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ టిడిపి ఇన్చార్జి వసునూరి సన్నీ ఆధ్వర్యంలో, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ లింగయ్య కి, ఎమ్మార్వో హసీనా కి మేడిపల్లి పిఎస్ వారికి మిఠాయిలు పంచి సంతోషాన్ని వారితో పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ జనం కోరుకున్న విధంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాక్షసుని పాలన అంతమొందించి, బాబు కి పట్టం కట్టడం జరిగింది. బాబు నిండు అసెంబ్లీ సభలో శబదం చేసిన ప్రకారమే ముఖ్యమంత్రిగా మళ్లీ అసెంబ్లీలోకి అడుగు పెడుతున్నందుకు మాకు చాలా గర్వంగా ఉంది అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా వైభవం దిశగా అడుగులు వేస్తుందని అలాగే రానున్న స్థానిక సంస్థనికల్లో కూడా తెలుగుదేశం పార్టీ బరిలో నిలవబోతుందని ఈ సందర్భంగా సన్నీ తెలియజేశారు. అలాగే తెలంగాణలో అతి ముఖ్యంగా జంట కార్పొరేషన్ లోని టిడిపి అభిమానులు, నారా, నందమూరి అభిమానులు ప్రతి ఒక్కరూ టిడిపిలో జాయిన్ అయి క్రియాశీలిక రాజకీయాలతో పార్టీ జెండాను తెలంగాణలో కూడా రెపరెపలాడే విధంగా కృషి చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు శాస్త్రి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, అరుణ్, శ్రీకాంత్, మురళి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రవణ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 15 (నిజం చెపుతాం) వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, పుర కౌన్సిలర్ ఎండి సలీం మరియు వైద్య అధికారి డాక్టర్.నరసింహారావు సగరి లు ప్రజలకు సూచించారు. శనివారం అంబేద్కర్ చౌరస్తాలో గల అర్బన్ హెల్త్ సెంటర్ లో జాస్( జాయింట్ యాక్షన్ కమిటీ ) సమావేశం పురస్కరించుకొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పుర కౌన్సిలర్ ఎండి సలీం మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా,ఇండ్లలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇండ్ల మధ్య నిల్వనీరు ఉండకుండా చూసుకోవాలన్నారు.వైద్యాధికారి డాక్టర్.నరసింహారావు సగరి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమకాటుతో పాటు ఈగల వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ, డయేరియా,మలేరియా, టైఫాయిడ్, జ్వరం తదితర వ్యాధులు సోకకుండా అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు,వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.అర్బన్ హెల్త్ సెంటర్ హాస్పిటల్ కి వచ్చే రోగులకు అన్ని రకాల చికిత్సలు అందించడం జరుగుతుందని,అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్. వర్ష, స్టాఫ్ నర్స్ శ్రీలత,రామేశ్వర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్ 2024 ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ విద్యార్థి ప్రతిభ



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం): నిన్న సాయంత్రం విడుదల చేసిన తెలంగాణ ఐసెట్ 2024 ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ ,పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని వల్లెం మాధురి రాష్ట్రస్థాయిలో 740 ర్యాంకు సాధించింది .ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం మాధురిని ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసులో నిందితుల అరెస్ట్

వెల్గటూర్ జూన్ 15(నిజం చేపుతాం )వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామంలో మే 4 వ తేదీన జరిగిన దాడి ఘటనలో పరారీలో ఉన్న నిందితులు అయినటువంటి ముంజ%శీ%పల్లి గ్రామానికి చెందిన బైరం తరుణ్, బైరం కరుణ్ మరియు పనుగంటి మధుకర్ అను ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ఈరోజు ధర్మపురి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగావారి ముగ్గురికి 14 రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకి తరలించడం జరిగిందని స్థానిక ఎస్.ఐ.ఉమా సాగర్ తెలిపారు

## బిఎస్పి పార్టీ కి మొహమ్మద్ ముజాహిద్ రాజీనామా




జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం): జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం టౌన్ ప్రెసిడెంట్ బిఎస్పి జిల్లా మైనార్టీ కన్వీనర్ మొహమ్మద్ ముజాహిద్ ప్రెస్ మీడియా ముందు పార్టీకి రాజీనామా చేశారు. మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీలో లీడర్షిప్ లేక పార్టీ సిద్ధాంతాలకు నమ్మినవారికి పార్టీ గుర్తించడం లేదని కోరుట్ల పట్టణంలో బీఎస్పీ పార్టీని ఎంతో కష్టపడి బలోపేతం చేసిన మహమ్మద్ ముజాహిద్ పార్టీకి రాజీనామా చేశారు.

## రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం ఎదుట ధర్నాకు దరఖాస్తు

**- డబల్ రోడ్డు , డ్రైనేజీ నిర్మాణాలలో నాణ్యతా లోపం**

**- నిబంధనలకు విరుద్ధంగా పనులు**

**- ఎన్ని పిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు**

**- మరోసారి అదనపు కలెక్టర్ కు పిర్యాదులు**




జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.శ్రీనివాస్ ను శనివారం బుగ్గారం మండల అభివృద్ధి కమిటి కన్వీనర్ చుక్క గంగారెడ్డి కోరారు. బుగ్గారంలో నూతనంగా నిర్మించిన డబల్ రోడ్డు పనులు, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ పనులు నిబంధనలకు విరుద్ధంగా, పూర్తి నాణ్యతా లోపంతో జరిగాయని ఆయన ఆరోపించారు. గత ఏడాది కాలం నుండి అనేక పర్యాయాలు పిర్యాదులు చేశామని తెలిపారు. ఎన్నో సార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా రోడ్లు, భవనాల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన పలువురు గ్రామస్తులతో కలిసి మరోసారి జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు కు డబల్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాల లోపం పై వేర్వేరుగా పిర్యాదులు చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ల బిల్లులు నిలిపి వేసి తగు విచారణ జరిపి లోపాలపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వీటివల్ల నష్ట పోయిన ప్రజలకు తగు నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. రోడ్లు, భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే బుగ్గారం ప్రజలకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని ఆయన వివరించారు. అట్టి నష్టాన్ని నేరుగా ప్రజలకు సంబంధిత కాంటాక్టర్ ల నుండి ఇప్పించి, నాణ్యత లేని డబల్ రోడ్డు, డ్రైనేజీలు తొలగించి, నాణ్యత తో పున: నిర్మాణం చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో రోడ్లు - భవనాల శాఖ కార్యాలయం ఎదుట నష్టపోయిన బుగ్గారం ప్రజలతో శాంతియుతంగా ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. అందుకే స్వయంగా రోడ్లు , భవనాల శాఖ జగిత్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి యం.శ్రీనివాస్ ను కలిసి శాంతియుతంగా నిర్వహించే మా నిరసన - ధర్నాకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు. చుక్క గంగారెడ్డి వెంట గ్రామ అభివృద్ధి కమిటి యొక్క కోర్ కమిటీ కో చైర్మన్ పెద్దనవేని రాగన్న, పరుమాల సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శిల్పారామం లో కూచిపూడి నృత్య ప్రదర్శన, కర్ణాటక గాత్ర కచేరి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15,( నిజం న్యూస్) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎస్ ఎల్ వి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు చింత నాగార్జున శిష్య బృందం కర్ణాటక గాత్ర కచేరి కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కర్ణాటక గాత్ర కచేరీలో చూడరమ్మ సతులారా, భో శంభో, వేంకటేశుడు, తర తరాల తిరుమల, స్వాగతం కృష్ణ , గోదావరి అంశాలను కళాకారులూ ఆలపించారు. చింత నాగజ్యోతి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా ఆనంద నర్తన గణపతిమ్ కొలువైతివారంగా సాయి, రరావేణు గోపాల, దేవా దేవా, శృంగారలహరి, జనుత శబ్దం, మహాలక్ష్మి కౌతం అంశాలను ప్రదర్శించి మెప్పించారు.




## పాఠ్యపుస్తకాలు, ఏకరుప దుస్తులు పంపిణీ




గొల్లపెల్లి జూన్ 15 (నిజం చెపుతాం) సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని మోడల్ స్కూల్ ప్రధానోపా ధ్యాయులు ఈరవేని రాజ్ కుమార్ అన్నారు.గొల్లపెల్లి మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ విద్యార్థు లకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాఠ్యపుస్త కాలు,ఏక రూప దుస్తులను అమ్మ అదర్శ పాఠశాల కమిటి చైర్మన్ కొల సంధ్య తొ కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు. కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ నగేష్,పాఠశాల గ్రంథాలయ బాద్యులు హరిప్రియ,ఉపాద్యాయులు సతీష్,మురళీదర్,అన్నపూర్ణ,వ్యాయామ ఉపాద్యాయురాలు రజిత,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బిజెపిలో క్యాడర్ను పెంచుతున్న లీడర్ బేతి సుభాష్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్15,( నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీలో క్యాడర్ పెరుగుతుందని బిజెపి కార్యకర్తలు అంటున్నారు, ముఖ్యంగా గత ఎమ్మెల్యే ఎన్నికల వరకు బిజెపిలో సెకండ్ క్యాడర్, సెకండ్ లీడర్ లేదు అని అన్న బిజెపి నాయకుల కార్యకర్తలు ఎంపీ ఎలక్షన్ల లలో మాజీ శాసనసభ్యుడు టిఆర్ఎస్ పార్టీ నుండి ఈటల రాజేందర్ గెలుపు కోసం ఎంపీ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీలో చేరి ఉద్యమంలో సహచర్యం పరిపాలనలో సహచర్యం వారి మధ్యన ఉండడం చేత ఈటల రాజేందర్ కోరిక మేరకు బిజెపి కార్యవర్గంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని అత్యధిక మెజారిటీతో బేతి సుభాష్ రెడ్డి గెలిపించాడని ఒక వర్గం కార్యకర్తలు అంటున్నారు, ఢిల్లీలో సైతం కేంద్ర మంత్రివర్గం రాష్ట్ర నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం, తర్వాత జరిగే రాజకీయ పరిణామాలలో సుభాష్ రెడ్డి ముఖ్య పాత్ర ఉంటుందని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అంటున్నారు

## పుప్పాల శ్రీధర్ ను వెంటనే అరెస్టు చేయాలి

**- నేషనల్ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్**



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం): జగిత్యాల డి.ఎం అండ్ హెచ్.ఓ పుప్పాల శ్రీధర్ ను వెంటనే అరెస్టు చేయాలని నేషనల్ అట్రాసిటీ ప్రివెన్షన్ కోర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సావెల గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ రాజకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 24వ తేదీన జగిత్యాల డి.ఎం.అండ్ హెచ్.ఓ పుప్పాల శ్రీధర్ వేధింపులు భరించ లేకనే 104 సిబ్బంది రాజ్ కుమార్ మరణించారన్నారు. శ్రీధర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదై 20 రోజులు గడుస్తున్న అతడిని నేటి వరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం బాధాకరమన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు 104 సిబ్బందిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.రాజ్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని సౌకర్యాలను వెంటనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్వాడి సుదర్శన్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ 104 సిబ్బంది షఫీయుద్దీన్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను తరలించ కుండా చర్యలు తీసుకోవాలి




జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం) జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలంలో బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించకుండా మండలంలోని సరిహద్దు గ్రామమైన కలికోట శివారులో వెంటనే చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని బి.జె వై.ఏం ఆధ్వర్యంలో కథలాపూర్ ఎస్.ఐ కి వినతిపత్రన్ని బీజేవైఎం నాయకులు అందజేశారు. గోవులను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.జే.వై.ఏం జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల మారుతి,మండల ప్రధాన కార్యదర్శి గంద్ర విజయ్ రావు,బి.జే.వై.యం జిల్లా నాయకులు కాసోజి ప్రతాప్ నాయకులు అల్గోట్ ప్రమోద్, మల్యాల శ్రీకర్ గౌడ్ పాల్గొన్నారు.

## వర్షాలు కురావలని గ్రామస్తుల ప్రత్యేక పూజలు



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 15(నిజం చెపుతాం): దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామస్తులు గ్రామ దేవతలకు జలాభిషేకాన్ని నిర్వహిస్తూ వేడుకున్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ గోదావరి నుండి తీసుకవచ్చిన నీళ్లతో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి డప్పు చప్పుళ్లు, సన్నాయి వాయిధ్యాల మధ్య గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామంలో ఉన్న 150 కి పైగా దేవాలయాల్లోని దేవతామూర్తులను గోదావరి నీటితో అభిషేకాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో కొలిచారు. పిల్లలు, మహిళలు, పెద్దలు సమిష్టిగా గ్రామ మదేవతు లను పూజలు చేసి వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. గత 22 ఏళ్లుగా ప్రతి ఏటా పెద్దల నుంచి ఇది ఆనవాయితీగా వస్తుందని, గోదావరి జలాలతో గ్రామదేవతలను అభిషేకం చేస్తే సంవత్సరం పాటు పాడిపంట,వర్షాలతో గ్రామం సుఖసంతోషంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నొట్ పుస్తకాలు అందించటం అబినందనీయం




గొల్లపెల్లి జూన్ 15 (నిజం చెపుతాం) మండలంలోని భీంరాజ్పల్లి గ్రామంలో భీంరాజ్పల్లి బొమ్మెన కుమార్ (బీబీకే) ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఎంఈవో జమునదేవి చేతుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 1%-%5వ తరగతి విద్యార్థులకు నోట్బుక్‌లు, పెన్సిల్స్, స్లేట్స్, మధ్యాహ్న భోజన పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా జమునాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం మూతపడిన పాఠశాలలను సైతం ప్రారంభించిందని, ప్రతి ఒక్కరు పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు నోట్‌బుక్‌లు, మధ్యాహ్న భోజన సామాగ్రిని అందజేసిన బొమ్మెన కుమార్‌ను అభినందించారు. అలాగే ప్రభుత్వం తరుపున విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీబీకే నిర్వాహకులు బొమ్మెన కుమార్, ఉపాధ్యాయులు రజిత, శ్యామల, సింగారపు లచ్చయ్య, సింగారపు మహేశ్, కొలగాని గంగచారి, నర్సయ్య, కొలగాని ఎర్రయ్య పాల్గొన్నారు.

## మల్లాపూర్ హైదరాబాద్ బస్సు నడిపించాల్సింది గా రవాణా మంత్రి ని కోరిన జువ్వాడి కృష్ణారావు



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 15 (నిజం చెప్తుతం):జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సులు నడిపించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని సచివాలయంలో మంత్రిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో కృష్ణారావు మాట్లాడుతూ మల్లాపూర్ మండలం నుండి విద్యార్థులు ఉద్యోగులు హైదరాబాదులో చదువుకోవడం ఉద్యోగాలు చేయడం ఇతర వ్యాపారల నిమిత్తం వెళ్తుంటారని అలాంటి వారికి మల్లాపూర్ నుండి హైదరాబాదుకు సరైన రవాణా సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని హైదరాబాద్ వెళ్ళాలి అంటే మూడు బస్సులు మార్చాల్సిన పరిస్థితి ఉందని కాబట్టి కోరుట్ల పట్టణం నుండి బస్సు బయలుదేరి మల్లాపూర్ మండలం రేగుంట మల్లాపూర్ ముత్యంపేట మీదుగా ఆర్మూర్ నుండి ఒక బస్సు బయలుదేరే విధంగా అలాగే మెట్పల్లి పట్టణం నుండి మరో బస్సు బయలుదేరి మల్లాపూర్ మండలం ముత్యంపేట మల్లాపూర్ రేగుంట గ్రామాల మీదుగా రాయికల్ జగిత్యాల్ ద్వారా హైదరాబాద్ వెళ్లే విధంగా రెండు బస్సులు నడిపించాల్సింది గా మంత్రి ని కోరారు. వీటితో పాటు మల్లాపూర్ నుండి మెట్టుపల్లి వెళ్లే బస్సులు మండలంలోని కుస్తాపూర్ రత్నాపూర్ గ్రామంలో నుండి నడిపించాలని మంత్రిని కోరారు.ఊరు బయట నుండి బస్సులు వెళ్లడం వల్ల రెండు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు దీనికి మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశిస్తానని జువ్వాడి కృష్ణారావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.